నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 16, జూన్ 2024 16 పేజీలు



# జిల్లా కలెక్టర్‌గా తేజస్ నందలాల్ పవార్



ప్రభాతవార్త, సూర్యాపేట: జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు శనివారం బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసింది. వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూర్యాపేట జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# వనమహోత్సవానికి కార్యాచరణ

- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1.11 కోట్ల మొక్కలు నాటే లక్ష్యం
- నర్సరీలో మొక్కలు సిద్ధం
- శాఖల వారీగా మొక్కల కేటాయింపు
- పురపాలికల్లో మొక్కలు నాటేందుకు కార్యాచరణ సిద్ధం



2 లో..

ప్రభాతవార్త, సూర్యాపేట: అడవుల శాతం పెరిగితేనే అధిక వర్షాపాతం నమోదు అవుతుంది. ఆశించిన వర్షాలు కురిస్తే పంటలు బాగా పండుతాయి. తాగు, సాగునీటి సమస్య తీరుతుంది. పల్లె సీమలు పచ్చదనాన్ని నింపుకుంటాయి. భారతదేశంలో అధిక శాతం జనాభా వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తుంది. ఈ క్రమంలో అధిక వర్షపాతం అవసరం. అడవుల శాతం పెరిగితేనే అధిక వర్షపాతం నమోదవుతుంది. తద్వారా పంటలు బాగా పండుతాయి. రైతులు ఆనందంతో ఉంటారు.ఈ నేపథ్యంలో 2015 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వము హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించింది. భారీ మొత్తంలో మొక్కలు నాటి 23శాతం ఉన్న అడవులను 33 శాతానికి పెంచాలని నిర్ణయించింది.

# సర్కారు బడులకు పూర్వ వైభవం



2లో...



2 లో..

# రైతుకు పెట్టుబడి సహాయం ఏది..?

నల్గొండ అర్బన్ ప్రభాతవార్త: పెట్టుబడి సాయం అందించి, రైతులు సాగు ఖర్చులకు అప్పులు చేయకుండా ఆదుకునేందుకు 2018లో రైతుబంధు పథకాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అయితే మొదట ఈ పథకం బాగానే ఉన్నా రానురాను రైతులకు నిరపయోగంగా మారే పరిస్థితులు నెలకొన్నాయి.

- నేటికి రైతుబంధు ప్రకటించని ప్రభుత్వం
- స్పష్టత లేకపోవడంతో వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్న రైతులు
- వానాకాలం సాగుకు సిద్ధమవుతున్న అన్నదాతలు
- నానాటికి పెరుగుతున్న సాగు ఖర్చులు
- 2023 యాసంగి సీజన్‌లో రూ.624.13కోట్లు రైతుల ఖాతాలో జమ

# వనమహోత్సవానికి కార్యాచరణ

మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలోనే గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రతిఏటా జూలై, ఆగస్టు మాసాల్లో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు భాగస్వామ్యమై హరితహారాన్ని విజయవంతం చేస్తున్నారు. ఈ ఏడాది కూడా తొమ్మిదో విడత హరితహారాన్ని నిర్వహించేందుకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. నర్సరీలో మొక్కలను పెంచి సిద్ధంగా ఉంచారు. జనాభా ప్రాతిపదికన కొన్ని గ్రామాల్లో నీ నర్సరీలో 20 వేల మొక్కలు, మరి కొన్ని గ్రామాల్లో 40వేల మొక్కలను పెంచి హరితహారానికి సిద్ధంగా ఉంచారు. వివిధ శాఖల అధికారులు కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. ఏ ఏ శాఖ పరంగా ఎన్ని మొక్కలు నాటాలో నిర్ణయించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 1.11 కోట్ల మొక్కలు నాటేందుకు రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్ణయించింది. అటవీ, పంచాయతీరాజ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, నీటిపారుదల, వ్యవసాయ, రెవెన్యూ, పశుసంవర్ధక శాఖ, సాంఘిక సంక్షేమ, విద్య, వైద్య, ఆరోగ్య శాఖల ఆధ్వర్యంలో మొక్కలను హరితహారంలో నాటనున్నారు. ఈ మేరకు లక్ష్యాన్ని శాఖల వారీగా కేటాయించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హరితహారం పేరుతో మొక్కల నాటకం కాంగ్రెస్ ప్రభుత్వం హరితహారాన్ని వనమోత్సవ కార్యక్రమంలో మార్చి మొదటి విడతగా అమలు చేసేందుకు సిద్ధమైంది. ఖాళీ స్థలాల్లో, రహదారులకు ఇరువైపులా, చెరువు కట్టలపై, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో, విద్యాసంస్థల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో తదితర కార్యాలయాల్లో మొక్కలను నాటనున్నారు. నల్లగొండ జిల్లాలో 47.25 లక్షల మొక్కలు నాటే లక్ష్యంగా నిర్ణయించారు. సూర్యాపేట జిల్లాలో 35.24 లక్షలు మొక్కలు నాటే లక్ష్యంగా, యాదాద్రి భువనగిరి జిల్లాలో 28.52 లక్షలు మొక్కలు నాటే లక్ష్యంగా నిర్ణయించారు. ఇప్పటికే ఆయా గ్రామాల్లోని నర్సరీలో సుమారు 76 లక్షల మొక్కలను సిద్ధంగా ఉంచారు. పూలు, పండ్ల మొక్కలను కూడా నర్సరీలో పెంచి సిద్ధంగా ఉంచారు. గత 5,6 మాసాలుగా నర్సరీలో మొక్కలను పెంచుతున్నారు. నల్లగొండ జిల్లాలో 844 గ్రామ పంచాయతీలు, సూర్యాపేట జిల్లాలో 475 గ్రామపంచాయతీలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయతీ ఉన్నాయి. వీటితోపాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 19 మున్సిపాలిటీలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు, నల్గొండ జిల్లాలో 8 మున్సిపాలిటీలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరు మున్సిపాలిటీలు ఉన్నాయి. ఆవాస గ్రామంలో సైతం మొక్కలున్నారు. శాఖల వారీగా మొక్కలను కేటాయించడంతో అధికారులు ఆయా గ్రామాల్లో మొక్కలు నాటేందుకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 19 మున్సిపాలిటీల్లో 20,73,200 మొక్కలు నాటే లక్ష్యంగా నిర్ణయించారు. సూర్యాపేట జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలో 8,62,000 మొక్కలు, నల్గొండ జిల్లాలోని ఎనిమిది మున్సిపాలిటీల్లో 12,72,000 మొక్కలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరు మున్సిపాలిటీలలో 7,15,000 మొక్కలు పంపిణీ చేయనున్నారు. పూలు, పండ్ల మొక్కలను ఇంటింటికి అందజేయనున్నారు. గులాబీ, మల్లె, మందార, గోరింటా, చామంతి, పారిజాతం, తులసి, జామ, ఉసిరి, నిమ్మ, దానిమ్మ, సీతాఫలం, చింత, వేప, మారేడు, కానుగ తదితర మొక్కలను నర్సరీలో పెంచి ఉంచారు. వర్షాలు కురవగానే వనమహోత్సవం కార్యక్రమం ప్రారంభించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వనమహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికార యంత్రాంగాన్ని సన్నద్ధం చేస్తుంది.

# రైతుకు పెట్టుబడి సహాయం ఏది..?

మొదటి పేజీ తరువాయి

రైతులు సాగు చేసే ముందు ఈ నిధులను ఖాతాలో జమచేస్తే సాగుకు వాడుకునే అవకాశం ఉంటుంది. డిసెంబర్‌లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఓటమి చెంది కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎకరాకు సంవత్సరానికి రూ.10వేలు రైతుబంధు ఇస్తుండగా ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఎకరాకు రూ.15000 ఇస్తామంటూ హామీ ఇచ్చింది. గత సీజన్‌లో రూ.10వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమచేయగా, ఈ వానాకాలం సీజన్‌లో మాత్రం ఎకరాకు రూ.15వేల చొప్పున జమ చేసేందుకు ప్రభుత్వం రైతు భరోసా పేరుతో హామీ ఇచ్చింది కానీ నేటి వరకు ఈ విషయంలో స్పష్టత లేకపోవడంతో రైతులు మళ్లీ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించేలా ఉన్నారు.

ఇప్పటికే వానాకాలం సీజన్‌కు సంబంధించిన పనులు రైతులు ప్రారంభించారు. దుక్కులు దున్ని సాగుకు సిద్దమవుతున్నారు. జిల్లాలో తొలకరి జల్లులు కురవడంతో రైతులు సాగుకు సిద్దమయ్యారు. కానీ ఇప్పటికీ రైతుభరోసాకు సంబంధించి ప్రభుత్వం ఎటువంటి ప్రకటన చేయకపోవడంతో నిధుల జమపై అనిశ్చితి నెలకొంది. గతంలో వానాకాలం సీజన్‌కు సంబంధించి పది రోజుల ముందే రైతుబంధు నిధులు ఎప్పుడు జమ చేసేదో, పదిరోజుల ముందే ప్రకటన చేసేది. కానీ ఈ ఏడాది ఇప్పటివరకు ప్రకటించకపోవడంతో రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయించాల్సి వస్తుంది.

**– జిల్లాలో ఈ ఏడాది 11.47లక్షల ఎకరాల్లో పంటలసాగు అంచనా**

**యాసంగిలో రూ.624.13కోట్లు రైతుల ఖాతాల్లో జమ**

రైతుబంధు పథకం కింద జిల్లా వ్యాప్తంగా 2023 యాసంగి సీజన్‌లో 5,42,089 మంది రైతులకు దాదాపు రూ.624.13కోట్లు వ్యవసాయ పెట్టుబడి సహాయం కింద ఎకరాకు రూ.5000చొప్పున అందజేయుటకు రైతులకు అవకాశం కల్పించారు.

యాసంగి సీజన్‌లో 4,71,185 మంది రైతులకు రూ.433.48కోట్లు రైతుల ఖాతాలో జమ చేశారు. కాగా గతేడాది అందరి రైతులకు ఒకేసారి జమ చేయకుండా ఎకరాల వారీగా రైతులు ఖాతాలో జమ చేశారు. ముందుగా ఒక్క ఎకరా ఉన్న రైతుల నుంచి విడతల వారీగా ఎక్కువ పొలం ఉన్న రైతులకు ఖాతాల్లో రైతుబంధు జమచేశారు. జిల్లాలో వానాకాలం పంటల సాగుకు సంబంధించి జిల్లా వ్యవసాయశాఖ ప్రణాళికలను రూపొందించింది.11లక్షల 47వేల ఎకరాల్లో వివిధ పంటలు సాగుచేసేలా అధికారులు ప్రణాళికలు సిద్దం చేశారు. వరి 5,19,160 ఎకరాల్లో, పత్తి 5,40,000 ఎకరాల్లో జొన్నలు 1580 ఎకరాల్లో, కందులు 4,710 ఎకరాల్లో,పెసర 1468 ఎకరాల్లో, వెరుశెనగ పంటను 1145 ఎకరాల్లో ఇతర పంటలను 80517 ఎకరాల్లో సాగు చేసేలా ప్రణాళిక సిద్దం చేశారు. ఇక పండ్ల తోటలు ఇతర పంటలు మరో 57349 ఎకరాల్లో సాగు చేసేలా ప్రణాళిక సిద్దం చేశారు.

ఇప్పటికే రైతులు దుక్కులు దున్నడం ప్రారంభించినా నిధుల జమపై మాత్రం ఎలాంటి ప్రకటన ప్రభుత్వం చేయడం లేదు. సాగుకు సంబంధించి సాగు ఖర్చుల కోసం రోజు రోజుకు పెరుగుతుండటంతో రైతుభరోసా ఖాతాల్లో జమ చేస్తే రైతులకు కొంత ఊరట కలగనుంది. ఇప్పటి వరకు వ్యవసాయ అధికారులు ఎలాంటి కసరత్తులు ప్రారంభించకపోవడంతో ఇప్పట్లో రైతుబంధు వచ్చేలా కనిపించడం లేదు.

**బోనస్ మాటేంటి...?**

ఎన్నికలకు ముందు వరికి రూ.500బోనస్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ గెలిచిన తర్వాత కేవలం సన్నాలకు మాత్రమే బోనస్ ఇస్తామని ఇటీవల ప్రకటించింది. దీంతో రైతులంతా దొడ్డు రకాల నుంచి సన్నాల వైపు మళ్లారు. ఎక్కువగా బీపీటి రకాల విత్తనాలను కొనుగోలు చేసి సాగుచేయడానికి సిద్దమయ్యారు. ఈ సీజన్‌లో పండించిన ధాన్యానికి బోనస్ వస్తుందా లేదా అని చాలా మంది రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

ఇదిలా ఉండగా వ్యాపారులతో ఒప్పందం చేసుకుని సీడ్ విత్తనాలు సాగు చేస్తున్న రైతుల్లో కొంత ఆందోళన నెలకొంది. సీడ్ విత్తనాలు సాగు చేస్తున్నామని చెబితే ప్రభుత్వం బోనస్ ఇస్తుందో లేదోనని వ్యవసాయాధికారులకు సరైన సమాచారం ఇవ్వడం లేదు. రైతులు సమాచారం ఇవ్వకపోవడంతో పంటలన నమోదుకు ఏఈవోలు ఇబ్బందులు పడుతున్నారు.

**– యాసంగిలో విడతల వారీగా –**

నిధుల కొరత కారణంగా యాసంగికి పెట్టుబడి సాయాన్ని విడతల వారీగా పంపిణీ చేశారు. దీంతో రైతు భరోసాకు కాంగ్రెస్ ప్రభుత్వం పరిమితులు విధిస్తుందన్న ప్రచారం జరిగింది. అనర్హులకు రైతు భరోసా అందించడం ద్వారా ప్రజాధనం వృదా అయిందని ప్రస్తుతపాలకులు భావిస్తున్నారు.

రోడ్లు, గుట్టలు, సాగుకు యోగ్యంగా లేని భూములు, వెంచర్లుగా మారిన భూములకు పెట్టుబడి సాయం ఇవ్వొద్దని నిర్ణయించినట్లు తెలుస్తోంది. అంతే కాకుండా రైతు భరోసాను ఐదెకరాల్లోపు రైతులకే పరిమతం చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. అయితే ఈ అంశాలపై స్పష్టత లేదు.

**సాయం అందిస్తే బాగుండు – ( జోగు రమేష్ రైతు కస్తాల )**

ఇప్పటికే వానాకాలం సీజన్ ప్రారంభం కావడంతో 4ఎకరాల్లో పత్తి, ఎకరం వరిసాగుచేసేందుకు పోలాన్ని సిద్దం చేశాను. ఎకరాకు రూ.30వేల వరకు పెట్టుబడి పెట్టాల్సి వస్తుంది. ప్రభుత్వం పెట్టుబడి సాయం అందిస్తే బయట అప్పులు చేయాల్సిన అవసరం ఉండదు.

**ప్రభుత్వం నుండి ఆదేశాలు రాలేదు – (శ్రవణ్ కుమార్ జిల్లా వ్యవసాయాధికారి)**

రైతులకు పెట్టుబడి సాయానికి సంబంధించి ఇప్పటివరకు ప్రభుత్వంనుంచి ఎటువంటి ఆదేశాలు రాలేదు.రైతులు వారి ఖాతాలకు సంబంధించిన సమాచారం ఇప్పటికే ప్రభుత్వానికి అందజేశాం. సీసీఎల్‌ఏలో రైతులకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. దాన్ని బట్టి ప్రభుత్వం రైతుల ఖాతాల్లో నిధులు జమ చేస్తుంది.

# సర్కారు బడులకు పూర్వ వైభవం

రేవంత్‌రెడ్డి సర్కారులో విద్యకు పెద్దపీట

పాఠశాలల బలోపేతానికి అన్నిరకాల వసతులు కల్పిస్తాం

మీరు విద్యనందించండి

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



**నూతనకల్,15జూన్,ప్రభాతవార్త:**

సర్కారు బడులకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రోడ్లు ,భవనాలు,సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు.శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డితో కలిసి ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,దుస్తులు పంపిణి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో విద్యను పెడచెవిన పెట్టిందని సుమారు 6వేల పాఠశాలలను మూసివేసిందని తెలిపారు. తెలంగాణలో ఉన్న ఎందరో తెలంగాలో ఉన్న ఎందరో మేధావులు, డాక్టర్లు,ఇంజనీర్లు, రాజకీయ నాయకులు ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసించి గొప్ప నేరు ప్రఖ్యాతలు గడించారని,వారిని ఆదర్శంగా తీసుకుని నేడు తెలంగాణ రాష్టంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో పాఠశాలల బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 లక్షల రూపాయలతో మరుగుదొడ్ల నిర్మాణం, విద్యార్థులకు కంప్యూటర్లు అందజేస్తానని,బాలికలకు ప్రత్యేక వసతి గృహం, కంప్యూటర్ శిక్షణ ఇచ్చేందుకు శిక్షకులను ఏర్పాటు చేయాలని పాఠశాలల బలోపేతానికి కావలసిన అన్నిరకాల సదుపాయాలను వసతులను కల్పిస్తామని,మీరు విద్యార్థులకు కావలసిన నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేయాలని ఉపాధ్యాయులకు , విద్యాధికారులకు సూచించారు. అనంతరం తుంగతుర్తి మార్కెట్ కమిటి చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి కుమార్తె వనన్య సాయి జన్మదిన వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకట్రావు, అదనపు కలెక్టర్ ప్రియాంక, డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, డిఈవో అశోక్ కుమార్, డిఆర్‌డివో మధుసూదన్‌రాజు, ఎంపిపి భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుదాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నాగం సుదాకర్‌రెడ్డి, ఎంపిటిసి 2 పన్నాల రమా మల్లారెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపిడివో సునీత, ఎంఈవో రాములు నాయక్, అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యాసంస్థలను నిలబెట్టే బాధ్యత ప్రజా ప్రతినిధులదే

**తిరుమలగిరి ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలను, జూనియర్, డిగ్రీ కళాశాలను నిలబెట్టే బాధ్యత ప్రజాప్రతినిధులదేనని పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే.ఏ.మంగ అన్నారు. శనివారం తిరుమలగిరి మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థలు ఉన్నప్పటికీ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో చేర్పించి అధిక ఫీజులు చెల్లించి ఆర్థికంగా నష్టపోతున్నారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే విద్య అందుతుందని, గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల తల్లిదండ్రులను ప్రజాప్రతినిధులు చైతన్య వంతుల్ని చేయాలని కోరారు. అప్పుడే విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల, కళాశాలలో విద్యార్థులను చేర్పిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో పౌర స్పందన వేదిక జిల్లా అధ్యక్షులు ధన మూర్తి, తుంగతుర్తి ప్రాంతీయ అధ్యక్షులు పి.లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి దేవరాజ్, ఉపాధ్యక్షులు నరసయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.



# వాసవి క్లబ్ అధ్వర్యంలో డాన్ టు దస్క్ కార్యక్రమం



***హాలియా, ప్రభాతవార్త, జూన్ 15:***
హాలియా గ్రేటర్ వాసవి క్లబ్, వనితక్లబ్ అధ్వర్యంలో డాన్ టు దస్క్ కార్యక్రమాన్ని శనివారం హాలియాలో నిర్వహించారు. ఈసందర్భంగా హాలియాలోని వీధి వ్యాపారులకు గొడుగులు, 5 మంది పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిల్స్, నోట్స్‌లు, పెన్నులను, ట్రాఫిక్ పోలీసులకు సన్మానకార్యక్రమం, నూతన సభుయలను 10 మందిని చేర్పించడం, నేత్రదానం, 2000 లీటర్ల వాటర్ ట్యాంకులు, శివాలయంలో పూజలు, కుర్చీలు ఇవ్వడం తదితరకార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఐఈసీ అఫీసర్ నాలం అండాలు, ఐపీసీ బెలిదె మాధవిరవీందర్, రీజియన్ చైర్మన్ కొండూరు శోభన్‌బాబు, మారం అనిత, కొత్తమాస్ శ్రీనివాస్, బచ్చు సతీష్, గందె మహేష్, నేలంటి శ్రీధర్, గట్టు వెంకటేశ్వర్లు, కేశ శేఖర్, సముద్రాల అరవింద్, కుక్కడపు ఝాన్సీలక్ష్మి, వీరమళ్ల కళావతి, గార్లపాటి ధనమ్మ, గార్లపాటి శోభ, అర్యవైశ్య సంఘ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## దండుమల్కాపురంలో చోరీ

**30 తులాల బంగారం, రూ.2 లక్షల నగదు అపహరణ**

***చౌటుప్పల్, జూన్ 15 ప్రభాతవార్త***
చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామంలో శనివారం పట్టపగలే గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి దూరి బీబత్సవం సృష్టించారు. గ్రామానికి చెందిన సిద్దిపేట వెంకట్‌రెడ్డి ఇంట్లోకి దూరిన గురు్త తెలియని వ్యక్తులు అతడి ఇంట్లో ఉన్న 30 తులాల బంగారం, రూ.2 లక్షల నగదును చోరీ చేశారు. ఈ విషయంపై బాదితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పారిశుధ్య పనులను చేయించిన మున్సిపాలిటీ కౌన్సిలర్ వర్ర వెంకట్‌రెడ్డి

***హాలియా, ప్రభాతవార్త, జూన్ 15:***



హాలియా మున్సిపాలిటీ 11వ వార్డు వీరయ్యనగర్‌లో మురుగు కాల్వలను, వీధుల వెంట ఉన్న చెత్తా చెదారాలను, వ్యర్థాలను స్థానిక మున్సిపాలిటీ సిబ్బంది సహాయంతో తొలగించి పట్టణ పారిశుధ్య పనులను కౌన్సిలర్, నల్లగొండ జిల్లా కౌన్సిలర్ల ఫోరం అధ్యక్షులు వర్ర వెంకట్‌రెడ్డి శనివారం పర్యవేక్షించారు. ఈసందర్భంగా కాలనీవాసులతో మాట్లాడుతూ వర్షాకాలంలో తీసుకోవాల్సిన పలు జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. అయన వెంట మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వయో వృద్దుల భవనానికి బూడిద భిక్షమయ్యగౌడ్ ఆర్ధిక సహాయం

***బీబీనగర్, జూన్ 15 ప్రభాతవార్త***



బీబీనగర్ మండల కేంద్రంలోని వయో వృద్దుల సంక్షేమ సంఘ ఆశ్రమ భవనంను శనివారం ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ సందర్శించి సంఘం సభ్యులకు తనవంతు సమాయంగా సమకూర్చిన రూ.2 లక్షల ఆర్ధిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు భిక్షమయ్యగౌడ్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార ్యక్రమంలో వయో వృద్దుల సంఘం అధ్యక్షులు కాసుల సత్యనారాయణ, ఉపాద్యక్షులు ఎర్రం మనోహర్, బండారి ఆగమయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి బొర్ర లింగారెడ్డి, సలహాదారులు పంజాల పెద్ద రామాంజనేయులు, యాస నరసింహారెడ్డి, సురకంటి లక్ష్మారెడ్డి, సామ మల్లారెడ్డి, గోలనుకొండ ధర్మయ్య, సోమ నర్సింహా, పాములపటి కృష్ణ తదితరులున్నారు.

## మొక్కల పెంపకం బాధ్యతగా తీసుకోవాలి : ఎంపిపి యర్కల

***బీబీనగర్, జూన్ 15 ప్రభాతవార్త***
ప్రతి ఒక్కరు మొక్కల పెంపకం బాధ్యతగా తీసుకోవాలని ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ అన్నారు. మండలంలోని రాయరావుపేట గ్గఆమంలో స్టేట్ స్ట్రీట్ ఫౌండేషన్, మోటివేషన్ ఇండియా, సుధాకర్ చారిటీల సంయుక్త ఆధ్వర్యంలో గ్రామంలో గల రపబుత్వ గుట్టల ప్రాంతంలో 5 వేల ఈడ్ బాల్స్ సీతాఫలం, నేరేడు, సపోటా, ఎలుగ, మర్రి, రావి వివిధ రకాల విత్తనాలను మట్టి బాల్స్‌ను 120 మంది స్టేట్ స్ట్రీట్ వాలంటీర్స్ ద్వారా విసరడం జరిగింది. అదే విధంగా దాయర నుండి నెమరగొమ్ముల బస్టాప్ వరకు 250 మొక్కలను రోడ్డుకు ఇరువైపు నాటారు. ఈ కార్యక్రమంలో స్టేట్ స్ట్రీట్ ప్రతినిధులు, మోటివేషన్ ఇండియా ప్రతినిధులు ప్రవీణ్, శేఖర్ తదితరులున్నారు.



## పాఠశాల విద్యార్థులకు నోట్స్‌ల పంపిణీ

***కోదాడ,జూన్15, ప్రభాతవార్త :***



వాసవి యూత్ క్లబ్, కోదాడ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శనివారం నోట్ బుక్స్‌ను పంపిణీ చేశారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డాన్ టు డస్క్ కార్యక్రమంలో భాగంగా పలు సేవా కార్యక్రమాలను చేపట్టినట్టు క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఇమ్మడి అనంత చక్రవర్తి, డాక్టర్ వంగవీటి భరత్ చంద్ర తెలిపారు. స్థానిక టీచర్స్ కాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్‌ను, పెన్నులు, పెన్సిళ్లను అందజేశారు. అనంతరం ప్రధాన రహదారిపై గల వీధి వ్యాపారులకు గొడుగులను పంపిణీ చేశారు. వాసవి యూత్ క్లబ్ ద్వారా అవసరమైన వారికి సహాయ కార్యక్రమాలను అందజేయడమే తమ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జోన్ చైర్మన్ బెలిదే భరత్ కుమార్, నాగరాజు, ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## నేనావత్ లాలునాయక్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

**దేవరకొండ, జూన్15, ప్రభాతవార్త:**
మండలంలోని సూర్యతండా గ్రామానికి చెందిన నేనావత్ లాలు నాయక్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని శ్రీకార హస్పిటల్‌లో చికిత్స పొందు తున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శనివారం ఆస్పత్రికి వెళ్ళి పరామర్శించారు. బాధితుని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు ుసన్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాం క్షించారు. అనంతరం కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు.



## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బాలునాయక్

***దేవరకొండ, జూన్15, ప్రభాతవార్త:***



రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క పుట్టిన రోజు సందర్భంగా శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భగవంతుడు ఆయురారోగ్యాలను ఇచ్చి, ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.

## నేనావత్ శంకర్ నాయక్‌ను పరామర్శించిన కిషన్ నాయక్

**దేవరకొండ, జూన్15, ప్రభాతవార్త:** మండలంలోని గన్యా నాయక్ తండా గ్రామానికి చెందిన నేనావత్ శంకర్ నాయక్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని ఓవైసి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్ శనివారం హాస్పిటల్‌కు వెళ్ళి వారిని పరామర్శించారు. అనంతరం కిషన్ నాయక్ అక్కడి వైద్యులతో మాట్లాడి బాధితునికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. బాధితునికి రూ. 10వేలు ఆర్థిక సహాయం అందజేసినట్లు ఈ సందర్భంగా కిషన్ నాయక్ తెలిపారు.



## ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్షిప్‌కు ఎంపికైన విద్యార్థి

**తిరుమలగిరి ప్రభాతవార్త:** 2013-24 సంవత్సరానికి జాతీయ స్థాయిలో నిర్వహించిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్‌కు వెలిశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఆలకుంట్ల సంతోష్ ఎంపికైరని, ప్రధానోపాధ్యాయులు కె.అశోక్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం కింద ఎంపికైన విద్యార్థికి 9వ తరగతి నుండి ఇంటర్ రెండవ సంవత్సరం చదివేవరకు 4 సంవత్స రాల పాటు సంవత్సరానికి రూ.12వేలు చొప్పున ఉపకార వేతనం అందు తుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని అభినందించారు.



# కొనసాగుతున్న ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు

**-నేడు స్కూల్ అసిస్టెంట్ బదిలీలు, ఎస్‌జీటీల పదోన్నతులు**

*నడిగూడెం,జూన్15, (ప్రభాతవార్త) :*

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ కొనసాగుతుంది. ఈ నెల 8 నుంచి బదిలీల ప్రక్రియ ప్రారంభం అయిన సంగతి తెలిసిందే. గెజిటెడ్ హెడ్మాష్టర్లుగా పదోన్నతుల కోసం జిల్లాలో స్కూల్ అసిస్టెంట్లు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకున్నారు. వెబ్‌ఆప్షన్లు ఇచ్చారు. సీనియార్టీ ప్రకారం 102 మంది స్కూల్ అసిస్టెంట్‌లకు గెజిటెడ్ హెడ్మాష్టర్లుగా పదోన్నతి లభించింది. జిల్లాలో జీహెచ్ఎం ఖాళీలు 102 ఉన్నట్లుగా జిల్లా విద్యాశాఖాధికారులు రీజినల్ జాయింట్ డైరెక్టర్‌కు పంపారు. పదోన్నతులకు దరఖాస్తులు చేసుకున్న స్కూల్ అసిసెంటంట్లు 66 మందికి గెజిటెడ్ హెడ్మాష్టర్లుగా పదోన్నతి లభించింది. 36 జీహెచ్ఎంలు ఇతర జిల్లాల నుంచి సూర్యాపేట జిల్లాకు పదోన్నతిపై వచ్చారు. బాధ్యతలు కూడా స్వీకరించారు. జిల్లాలో 2739 మంది ఎస్‌జీటీ, స్కూల్ అసిస్టెంట్ల ప్రమోషన్లు, బదిలీల కోసం ధరఖాస్తు చేసుకున్నారు. 66 మంది ఎస్ఏలు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందారు. నేడు స్కూల్ అసిస్టెంట్ల బదిలీలు, ఎస్‌జీటీల ప్రమోషన్ల ప్రక్రియను ప్రారంభిస్తున్నారు. ఎస్‌జీటీల బదిలీల కోసం సర్వీసు ఆధారంగా పాయింట్లు కేటాయిస్తున్నారు. పాయింట్ల కేటాయింపుపై అభ్యంతరాలు స్వీకరించి పరిష్కరించిన తరువాత తుది జాబితా ప్రకటిస్తారు. పాఠశాలల వారీగా ఎస్‌జీటీల ఖాళీలను ప్రకటించి ఉపాధ్యాయుల నుంచి వెబ్ ఆప్షన్లను స్వీకరిస్తారు. సీనియార్టీ ప్రాతిపదికన కేటాయించిన పాయింట్లు ఆధారంగా వెబ్ ఆప్షన్లను పరిగణలోకి తీసుకుని ఆన్‌లైన్‌లో బదిలీ ఉత్తర్వులు జారీ చేయనున్నారు. స్కూల్ అసిస్టెంట్ బదిలీలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. సీనియార్టీ జాబితాను ప్రకటించి ఉపాధ్యాయుల సర్వీసు ఆధారంగా పాయింట్లు కేటాయించి అభ్యంతరాలను స్వీకరించి తుది జాబితా ప్రకటిస్తారు. రెండు, మూడు రోజుల్లో ప్రక్రియను పూర్తి గావించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

## ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు విశేషంగా కృషి చేయాలి

**-గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన ప్రధానోపాధ్యాయులకు యుటిఎఫ్ అభినందనలు**



**అనంతగిరి,జూన్15, ప్రభాతవార్త :** అనంతగిరి మండలంలో పదోన్నతులు పొంది గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు తీసుకున్న త్రిపురవరం హెచ్ఎం లక్ష్మీ నర్సయ్య, అనంతగిరి హెచ్ఎం షేక్ సలీమా, శాంతినగర్ హెచ్ఎం సిహెచ్.పురుషోత్తం రావులను శనివారం యూటిఎఫ్ అనంతగిరి మండల శాఖ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షులు మండవ ఉపేందర్ మాట్లాడుతూ.. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రధానోపాధ్యాయులు పాఠశాలల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ విద్యారంగ పర్యవేక్షణలో విశేషంగా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థుల నమోదు పరంగా బలోపేతం చేయాలన్నారు. గెజిటెడ్ హెచ్ఎంగా పదోన్నతులు పొందడం పట్ల ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. సుధీర్ఘకాలం అనంతరం ప్రభుత్వం పదోన్నతులు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, మహిళా కార్యదర్శి నాగ జ్యోతి, సీనియర్ నాయకులు మన్నెం నిరంజన్ రెడ్డి, మూర్తి, శ్రీధర్, హమీద్, స్టాలిన్, సోదర సంఘ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల సమస్యలు పరిష్కరించాలి

*కోదాడ,జూన్15, (ప్రభాతవార్త) :*



వయోవృద్ధుల సమస్యలు పరిష్కరించాలని సీనియర్ సిటిజెన్స్ సంఘం రాష్ట్ర నాయకులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. శనివారం ప్రపంచ వయోవృద్ధుల వేధింపుల నివారణ, అవగాహన దినోత్సవం సందర్భంగా తమ సమస్యలపై ఆర్‌డిఓ సూర్యనారాయణకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఇటీవల కాలంలో వయో వృద్ధులపై వేధింపులు, దాడులు అధికమవుతున్నాయి అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు, బంధువుల నిరాదరణకు గురై వయో వృద్ధులు రోడ్ల పాలవుతున్నారన్నారు. వయోభారంతో తమ పనులు తాము చేసుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వ అధికారులు వయోవృద్ధుల సమస్యలపై స్పందించి నిరాదరణకు గురి చేస్తున్న కుటుంబ సభ్యులకు అవగాహన కలిగించి వయోవృద్ధులకు ఆశ్రయం కల్పించాలన్నారు. వైద్యశాలల్లో వయోవృద్ధులకు నాణ్యమైన వైద్య సేవలు అందించే విధంగా కృషి చేయాలన్నారు. వయోవృద్ధులను హింసించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు, కోదాడ అధ్యక్షులు గడ్డం నర్సయ్య, కార్యదర్శి వెంకటేశ్వరరావు, రంగారావు, జాన్ పరీఫ్, రుక్కుద్దీన్, జానకి రెడ్డి, హరిబాబు, శోభా, భ్రమరాంబ, మట్టపల్లి రావు, నరసయ్య, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**కోదాడ,జూన్15, ప్రభాతవార్త :** మున్సిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలువురు కార్మికులు శనివారం మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, కమిషనర్ రమాదేవిలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ.. పురపాలక సంఘంలో చాలా సంవత్సరాలుగా చాలీ, చాలని వేతనాలతో పని చేస్తున్నామని, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెరగక దుర్భరమైన జీవితం గడుపుతున్నామని తెలిపారు. ప్రభుత్వం కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలన్నారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులకు పర్మినెంట్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా చైర్మన్, కమిషనర్లు మాట్లాడుతూ.. కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొమ్ము నాగేశ్వరరావు, కార్యదర్శి కుడుముల గోపి, యలమర్తి వెంకటేశ్వర్లు, నాగమణి, ధనమ్మ, బ్రహ్మం, మంగమ్మ, నాగరాజు, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీపీ ఎంపీడీవోకి వినతి

*మునగాల,జూన్15, (ప్రభాతవార్త) :*



మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల భవనం పూర్తిగా శిధిలావస్థకు చేరుకొని ఎన్నో ఏళ్ల కింద నిర్మించిన ఈ భవనం ఈ వర్షాలకు ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితిలో ఉందని ఎంపీపీ ఎంపీడీవోకు ప్రధానోపాధ్యాయురాలు పార్వతి భాయ్, సామాజిక కార్యకర్త సైదులు వినతిపత్రం అందించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు ఎప్పుడూ ఏ ప్రమాదం జరుగుతుందో అని భయంతో స్కూల్ టీచర్లు, విద్యార్థులు బిక్కుబిక్కుమంటున్నారు. ఈ విషయం సీఈఓ దృష్టికి తీసుకుపోయినట్లు చెప్పారు. ఈలోగా ఆ గదులు కూలిపోయి ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి ఉన్నందున దయచేసి తొందరగా కూల్చి వేయించడంతోపాటు అట్టి కూల్చి వేసిన గదుల స్థానంలో కొత్త వాటిని నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

కోదాడ



వార్త

## గ్రామాల్లో కొనసాగుతున్న సర్వే

*నడిగూడెం,జూన్15, (ప్రభాతవార్త) :*



మండలంలోని వివిధ గ్రామాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరాపై సర్వే కొనసాగుతుంది. శనివారం మండలంలోని సిరిపురం, వల్లాపురం, నడిగూడెం, తదితర గ్రామాల్లో అధికారులు సర్వే చేపట్టారు. ఇంటింటికి వెళ్ళి మంచినీటి ట్యాపులను పరిశీలించి నీరు వస్తుందా ... అని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా త్రాగునీటి సమస్యపై ఆరా తీశారు. పలు గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు సక్రమంగా సరఫరా కాకపోవడంతో ప్రజలు అధికారుల దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్ఇమామ్, ఎంపీవో దుర్గాప్రసాద్, పంచాయతీకార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీరఘునాధ స్వామి వారి మాసకళ్యాణం

*అనంతగిరి,జూన్15, (ప్రభాతవార్త) :*



అనంతగిరి మండల కేంద్రంలోని పురాతన సుప్రసిద్ధ శ్రీ రఘునాథ స్వామి ఆలయంలో ప్రతి మాసము నిర్వహిస్తున్న మాస కళ్యాణోత్సవం శనివారం నిర్వహించడం జరిగింది. కొండపల్లి కిషన్ రావు- రాణి దంపతులు దాతలుగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కొండపల్లి వాసు, కక్కిరేణి రామారావు, ఆలయ సీనియర్ అసిస్టెంట్ శంబిరెడ్డి, ఒరుగంటి రమేష్, గరిడేపల్లి ఉపేందర్, అర్చకులు రామకృష్ణ చార్యులు, రాఘవ చార్యులు, అఖిల్ కుమార చార్యులు పాల్గొన్నారు.

## కల్నల్ సంతోషబాబు త్యాగం చిరస్మరణీయం

**కోదాడ,జూన్15, ప్రభాతవార్త :** దేశం కోసం కల్నల్ సంతోషబాబు చేసిన త్యాగం చిరస్మరణీయమని ఐఎవి, వాసవి క్లబ్ బాధ్యులు పేర్కొన్నారు. శనివారం సంతోష్ బాబు వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ప్రధాన రహదారిపై గల ఆయన విగ్రహానికి ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్, వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశ సరిహద్దుల్లో సైనికుల జీవితాల త్యాగ ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా బ్రతుకుతున్నామన్నారు. దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహానీయుడు కల్నల్ సంతోషబాబు అని, ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఓ స్టేట్ కోఆర్డినేటర్, జిల్లా అధ్యక్షులు గుండా మధుసూదన్ రావు, వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ జగని ప్రసాద్, పిఆర్‌వో ఎస్.రమేష్, వై.ఉపేందర్, నాగ సైదులు, వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు ఇమ్మడి అనంత చక్రవర్తి, ప్రధాన కార్యదర్శి వంగవీటి భరత్ చంద్ర, కే.వెంకన్న, బి.సైదులు, వెంకట లక్ష్మీనారాయణ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# తిరుమలగిరి బస్టాండ్‌కు బస్సులు రావాలి

తిరుమలగిరి ప్రభాతవార్త: తిరుమలగిరి బస్టాండ్‌కు బస్సులు వచ్చే విధంగా ప్రజాప్రతినిధి చర్యలు తీసుకోవాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య శనివారం ఒక ప్రకటనలో కోరారు. తిరుమలగిరి పాత గ్రామంలో ఉన్న బస్టాండ్‌ను అభివృద్ధి చేసి, అన్ని డిపోలకు చెందిన ప్రతి బస్సు బస్టాండ్‌కు వచ్చేలా చూడాలని కోరారు. ఇదిగో తిరుమలగిరి బస్టాండ్ స్థానిక అధికార పార్టీ నాయకులు అభివృద్ధి చేస్తున్నామని చెప్తున్నా వీరు బస్టాండ్ కూడా అభివృద్ధి చేయాలని కోరారు. తిరుమలగిరి బస్టాండ్‌లోకి బస్సులు రాకపోవడం వల్ల సుమారు 15 వేల జనాభా



ఇబ్బందులు పడతావున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమలగిరి నందాపురం, తాటిపాముల, ఈదులపర్రె తండా, నెల్లిబండ తండా ఈ ప్రాంత ప్రజలు హైదరాబాద్‌కు పోవాలన్నా, తొర్రూరుకు పోవాలన్నా హనుమకొండ, సూర్యాపేట, యాదగిరిగుట్ట ప్రాంతాలకు ప్రజలు పోవాలంటే క్రాస్ రోడ్‌కి వెళ్లి బస్సు ఎక్కాలంటే ఒక మనిషికి రూ.30 నుండి రూ.50 వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలు సౌకర్యార్థము తొర్రూర్ డిపో, మహబూబాబాద్, గుట్ట, సూర్యాపేట, హైదరాబాద్, వరంగల్ డిపోల బస్సులన్నీ తిరుమలగిరి బస్టాండ్‌లోకి రావాలని కోరారు. తిరుమలగిరిలో బస్ డిపో ఏర్పాటు చేయాలని కోరారు.

## ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చెయ్యాలి

-సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు

మోత్కూర్ ప్రభాతవార్త: ఎన్నికలకు ముందు వృద్ధులకు నాలుగు వేలు, దివ్యాంగులకు రూ.6వేలు చొప్పున పెన్షన్ పెంచి, వందరోజుల్లో అమలు చేస్తామని ఆశపెట్టి, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్, ఆరు నెలలు గడచినా, పాత పద్ధతిలోనే రూ.2016లు ఇవ్వడం సరికాదని, ఇచ్చిన హామీని వెంటనే అమలు చెయ్యాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు శనివారం ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీలలో భాగంగా ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే వృధాప్య పెన్షన్ రూ.4వేలు, దివ్యాంగులకు రూ.6వేలు చొప్పున అమలు చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

తిరుమలగిరి ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని తిరుమలగిరి మండలంలోని భవిత సెంటర్‌లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా భవిత కేంద్రంలో విద్యార్థులను ప్రత్యేక ఉపాధ్యాయురాలు ఏ.వాణి విద్యార్థులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి శాంతయ్య మాట్లాడుతూ.. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు వారికి అనుగుణంగా పాఠ్యాంశాలను రూపొందించి బోధిస్తామని శారీరక మానసిక దివ్యాంగులకు అవసరాలకు తగ్గట్టుగా విద్యను అభ్యసించేలా చేసి వారి భవిష్యత్తుకు



బంగారు బాటలు వేస్తామని అన్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ట్రాన్స్పోర్ట్ అలవెన్స్ సౌకర్యం కలదు. ఈ యొక్క కార్యక్రమంలో మండల నోడల్ అధికారి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డి.శ్రీనివాస్, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ ఎం.పూర్ణచందర్‌రావు, ఉపాధ్యాయులు బొజ్జ అంజయ్య, కాటి సత్తయ్య, కాటి వెంకన్న, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రిని కలిసిన తెలంగాణ ఫైనాన్సర్ సభ్యులు

తిరుమలగిరి ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకల్లో రాష్ట్ర ఫైనాన్స్ కమిషనర్ సభ్యులు సంకేపల్లి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బట్టి విక్రమార్కకు శాలువా కప్పి పూల బోకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## సీఎం నిర్ణయం హర్షణీయం

గుండాల ప్రభాతవార్త :



గ్రామీణ వైద్యులపై జరుగుతున్న దాడులను నిలిపివేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని గుండాల మండలం గ్రామీణ వైద్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుండాల మండల గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు పొడిశెట్టి వెంకన్న, ప్రధాన కార్యదర్శి మారోజు సోమలింగాచారి, సీఎం రేవంత్ రెడ్డి, గ్రామీణ వైద్యులకు గుర్తింపు కార్డులు ఇస్తానని, ట్రైనింగ్ కూడా పూర్తి చేయిస్తానని స్పష్టమైన హామీ ఇచ్చినందుకు, దీనికి సహకరించిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, గుండాల మండలం గ్రామీణ వైద్యుల సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఈసీ మెంబర్ యాదగిరి, మాజీ సర్పంచ్ ధార సైదులు, గ్రామీణ వైద్యులు రమేష్, కొండలరావు, మధు, ఆనంద్, ధనరాజ్, నర్సింగరావు, శ్యామ్, శ్రీపతి కృష్ణ, కూరపాటి నరసింహ, గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

## అత్యాచారం చేసిన దుండగుడిని కఠినంగా శిక్షించాలి

మోత్కూర్,ప్రభాతవార్త: ఆభం శుభం తెలియని ఆరేళ్ళ చిన్నారిపై అత్యాచారం చేసి, హత్య చేసిన దుండగున్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కఠినమైన చర్యలు తీసుకోవడమే కాకుండా ఉరి శిక్షణు అమలు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం ఈ మేరకు పెద్దపల్లి జిల్లా సుల్తాన్ బాద్ మండలంలోని కాట్రపల్లి గ్రామంలో ఆరేళ్ళ చిన్నారిని ఎత్తుకెళ్లి అత్యాచారం చేసి హత్య దుండగున్ని కఠినంగా శిక్షించాలని కోరుతూ బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ప్లే కార్డులతో నిరసన వ్యక్తం చేసారు. అనంతరం తహసిల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి పట్టణ అధ్యక్షుడు నిలిగొండ మత్స్యగిరి, బీసీ సంఘం నాయకులు చెరుకు ఉప్పలయ్య, చిలుకమర్రి రాము, కురిమిళ్ల నరేష్, అంబటి విజయ్ కుమార్, రాకేష్, నర్సింహ్మ పాల్గొన్నారు.

## కడియం ఈశ్వర్ కుటుంబాని పరామర్శించిన బీజేపీ నాయకులు

తిరుమలగిరి ప్రభాతవార్త:



తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండలం గుండెపూరి గ్రామానికి చెందిన కడియం ఈశ్వర్ భార్య కడిశయం పావని అనారోగ్యం తో మృతి చెందింది. మృతి చెందిన కుటుంబ సభ్యులను బీజేపీ తుంగతుర్తి ఇంచార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య, బీజేపీ నాయకులు దీనదయాల్, యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్ నాయక్, లింగన్న, శ్రీకాంత్ తదితరులు పరామర్శించి సంతాపం తెలియజేసి వారి కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయం చేశారు.

## తొండలో ఆరోగ్య పోషణ కార్యక్రమం

తిరుమలగిరి ప్రభాతవార్త:



తిరుమలగిరి మండల పరిధిలోని తొండ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తిరుమలగిరి ఆధ్వర్యంలో ఆరోగ్య, పోషణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీడీపీఓ సాయి గీత ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ప్రతి నెల నిర్వహించే ఆరోగ్య పోషణ కార్యక్రమాన్ని గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలు సేవలు వినియోగించుకోవాలని కోరారు. ఆరోగ్య సిబ్బంది అందించే ఆరోగ్య సేవలు, అంగన్వాడీ కార్యకర్తలు అందించే ఆహారాన్ని సెంటర్‌లోనే తినాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ మాలోతు బిచ్చు నాయక్, డాక్టర్ సమత రాణి, లలిత, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి

అడ్డగూడూరు ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతికుమార్ అన్నారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం పట్టణ కేంద్రంలోని విద్యవనరుల కార్యాలయంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ క్రాంతి కుమార్‌కి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తూ, ప్రైవేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు తులాల సాయి, చిప్పలపల్లి బన్నీ తదితరులు పాల్గొన్నారు.



## విత్తనాలను సరఫరా చేయాలి

నడిగూడెం,జూన్15, ప్రభాతవార్త : వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో సరిపడా విత్తనాలను అందుబాటులో ఉంచి రైతులకు సరఫరా చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏనుగుల వీరాంజనేయులు కోరారు. గ్రామాల్లో రైతులు విత్తనాల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. సబ్సిడీపై విత్తనాలను అందజేయాలన్నారు. ఎక్కువ శాతం మంది రైతులు సన్నాలపై మొగ్గు చూపుతున్నాందున వారి అభిప్రాయానికి అనుగుణంగా విత్తనాలను అందుబాటులో ఉంచాలన్నారు. మెట్టపంటల విత్తనాలు కూడా సరఫరా చేయాలని కోరారు.

# నేను సైతం సేవా సంస్థ సేవలు అభినందనీయం

..గెజిటెడ్ హెడ్మాస్టర్ ఆర్.లక్ష్మి

*చింతపల్లి,15జూన్,(ప్రభాతవార్త):*

నేను సైతం సేవా సంస్థ సేవలు అభినందనీయమని జెడ్పీహెచ్ఎస్ గెజిటెడ్ హెడ్మాస్టర్ ఆర్.లక్ష్మి అన్నారు.చింతపల్లి మండల కేంద్రంలోని మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నేను సైతం సేవా సంస్థ తరుపున విద్యార్థులకు 20వేల రూపాయల విలువ గల నోట్‌బుక్స్‌ను శనివారం అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఏటా నేను సైతం సేవా సంస్థ తరుపున విద్యార్థులకు నోట్‌బుక్స్‌ను అందజేస్తున్నారని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు సంస్థ తరుపున నోట్ పుస్తకాలను అందజేయడం అభినందనీయం అన్నారు.సంస్థ నిర్వాహకులు కామేష్, ఫణికుమారి దంపతులకు పాఠశాల తరుపున శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిపిఎస్ హెడ్మాస్టర్ కొందూరు




ఆంజనేయులు, ఎంపిటిసి నల్లవెల్లి సదానందం, ఉపాధ్యాయులు రాజేశ్వరి, లక్ష్మి, లక్ష్మీబాయి, గోపాల కృష్ణ, అలివేలమ్మ, సైదులు, మల్లేశం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు వార్త

## వేతనాలు ఇప్పించండి మహాప్రభో

...తహసీల్దార్‌కు వినతి

*మర్రిగూడ,15జూన్,(ప్రభాతవార్త):*



గత ఎనిమిది నెలలుగా వేతనాలు అందక తమ కుటుంబాలు పస్తులు ఎదుర్కొంటున్నారని,తక్షణం నెలసరి వేతనాలు అందజేసి ఆదుకోవాలని మర్రిగూడ పిఎసిఎస్ క్లర్క్‌గా పని చేస్తున్న కోట మల్లికార్జున శనివారం మర్రిగూడ తహసీల్దార్ బి.శ్రీనివాస్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యాలయానికి హాజరయ్యేందుకు కనీసం రవాణా చార్జీలకు డబ్బులు లేక కుటుంబ పోషణ ఇబ్బందికరంగా మారిందని ఆయన వినతి పత్రంలో పేర్కొన్నారు.కాగా ఈ నెల కలెక్టర్‌కు కూడా విన్నపాన్ని అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు.అంతేకాకుండా పలుమార్లు సిబ్బందితో సహా జిల్లా సహకార అధికారికి సైతం విన్నవించినట్లు తెలిపారు.తక్షణం నిధులు మంజూరు చేసి తమ కుటుంబాలను ఆదుకోవాలని ఆయన కోరారు.

## బెల్టు షాపులు నిర్వహిస్తున్నారా.. ..తస్మాత్ జాగ్రత్త

..మర్రిగూడ ఎస్ఐ కె.రంగారెడ్డి హెచ్చరిక

*మర్రిగూడ,15జూన్,(ప్రభాతవార్త):*

మర్రిగూడ మండలంలో బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని మర్రిగూడ ఎస్ఐ కె.రంగారెడ్డి హెచ్చరించారు.శనివారం వైన్స్ బెల్టు నిర్వహణ షాపులపై దాడులు నిర్వహించారు. లెంకలపల్లి గ్రామానికి చెందిన పెంబెళ్ల భరత్ కిరాణంలో దాడి చేయగా 20లీటర్ల లిక్కర్ లభించగా,స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.చట్టపరంగా సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రంగారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ వైన్స్ షాపులనుండి ఎలాంటి అనుమతులు లేకుండా దిగుమతి చేసుకుని గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహించేవారిపై తీవ్రంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట కానిస్టేబుల్ సత్యంతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# కెనడాలో ఎమ్మెల్యే దొంతికి ఘన స్వాగతం

**-కెనడా తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి సన్మానం**

*నర్సంపేట, జూన్ 15, (ప్రభాతవార్త*

విదేశీ పర్యటనలో భాగంగా కెనడాలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి అపూర్వ స్వాగతం లభించింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో నిర్మించి ఆట మహాసభలకు ఆహ్వానం తీసుకున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అమెరికా పర్యటన పూర్తి చేసు కున్న అనంతరం అక్కడి నుండి కెనడా దేశం పర్యటనకు వెళ్లిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కెనడాలో పర్యటిస్తున్న సంద ర్భంలో తెలంగాణ డెవలప్మెంట్ ఫోరమ్(టీడీఎఫ్) ఆధ్వర్యంలో ఫోరం సభ్యులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికి ప్రవాస భారతీయులు శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఫోరం సభ్యులు నర్సంపేట ప్రాంత అభివృద్ధికి దొంతి చేసిన సేవలను కొనియాడారు.నర్సంపేట అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం ఎమ్మెల్యే మట్లాడుతూ కెనడాలో ఉన్న తెలుగు వారందరి కలయికతో నిర్వహించిన ఈ అపూర్వ సమ్మేళనం తనకు ఎంతో



సంతోషాన్ని ఇచ్చిందన్నారు.తనకు పెద్ద ఎత్తున స్వాగతం పలికి సన్మానించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ అభివృద్ధి ఎన్నారైల సహకారం మరువలేనన్నారు.తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం సభ్యులు రాజకీయంగా,ఆర్థికంగా సామాజికంగా రాణించి ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాం క్షించారు. రోశ భరతీయులు ఐక్యంగా ఉంటూ తెలంగాణతో పాటు నర్సంపేట ప్రాంత అభివృద్ధికి మీ సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కెనడా తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్‌బుక్స్, స్టేషనరీ అందజేత

*మర్రిగూడ,15జూన్,(ప్రభాతవార్త):*



మండలంలోని కొండూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆ గ్రామానికి చెందిన బండి శేఖర్ గౌడ్ పదివేల రూపాయల విలువ గల నోట్‌బుక్స్, స్టేషనరీ మెటీరియల్‌ను శనివారం అందజేశారు.ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయ బృందం రమేష్,నాగయ్య, శ్రీనివాస్‌రావు, రఘుపతి, వహీద్, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తుజ్యోతి ప్రార్థన మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎంపి డా.కడియం కావ్య



*ప్రభాతవార్త(ప్రతినిధి- హన్మకొండ:*

ధర్మసాగర్ మండలం కరుణాపురం క్రీస్తుజ్యోతి ప్రార్థన మందిరంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా.కడియం కావ్య, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో తన గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఆసియాలో అతిపెద్ద చర్చి అయిన కరుణాపురం క్రీస్తుజ్యోతి ప్రార్థన మందిరానికి వేలాదిగా తరలివస్తూ భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. నెల రోజుల్లో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్‌తో పాటు ఇక్కడ డ్రైనేజ్ నిర్మాణ పనులకు మంజూరు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ..నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ నాయకులు

*మర్రిగూడ,15జూన్,(ప్రభాతవార్త):*

ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామిడి వెంకట్‌రెడ్డి తండ్రి స్వర్గీయ రామిడి సత్తిరెడ్డి(80)దశదిన కార్యక్రమంలో శనివారం నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నమనేని రవీందర్‌రావు, ఉపాధ్యక్షులు కల్లెం జైపాల్‌రెడ్డి,పిఏసిఎస్ డైరెక్టర్ మల్లేశ,కాంగ్రెస్ నాయకులు ఏడుదొడ్ల విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# చిల్డ్రన్స్‌హోమ్ సందర్శించిన అదనపు జూనియర్ సివిల్‌జడ్జి సందీప

*జనగామ టౌన్, (ప్రభాతవార్త :*

జనగామ కోర్టు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వ ర్యంలో అదనపు జూని యర్ సివిల్ జడ్జి కె.సందీప జనగామ జిల్లాకేంద్రం లోని బాల-సదన్ (చిల్డ్రన్స్ హోమ్)ను శనివారం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె అక్కడి పిల్లల కష్ట సుఖాలను వారిని అడిగి తెలుసుకున్నారు. ఎలా చదువుకుంటున్నారు. ఆహారం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. పిల్లలు ఉత్సాహంగా ఉంచ డానికి పిల్లలతోపాటు పాటలు, పద్యాలు మొదలైనవి పాడించారు. పిల్లలు ఎప్పుడూ సంతోషంగా ఉండాలని అన్నారు. ఇండోర్ గేమ్స్, ఔట్‌డోర్ గేమ్స్ ఏం ఆడుతున్నారని, టీవీ పనిచేస్తుందా అని, భోజనం ఎలా ఉంది, టిఫిన్ పెడుతున్నారా, సిబ్బంది వలన మీకేమైనా బాధలు ఉన్నాయా అని వారిని అడిగి తెలుసుకున్నారు. . కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ చీఫ్, న్యాయవాది ఎం.రవీంద్ర, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఇ.జోష్న, అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ ఆర్.శ్రీహరి, బాలసదన్ చిల్డ్రన్ హోమ్ సూపరింటెండెంట్ వరుణిక, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు తమ లక్ష్య సాధనకోసం కృషి చేయాలి

**చిట్యాల రూరల్, జూన్ 15, ప్రభాతవార్త :** ప్రతిభ కనబర్చిన ఇతర విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులు తమ లక్ష్య సాధనకోసం కృషి చేయాలని పలువురు పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివి వార్షిక పరీక్ష ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన నీలకంఠం ఉమామహేశ్వరి, ఏర్పుల వాసవిలను అదే పాఠశాలలో పదో తరగతి చదివిన 1985 86 బ్యాచ్ పూర్వ విద్యార్థులు వారిని ఘనంగా సన్మానించి, రూ. 5వేల చొప్పున నగదు బహుమతి అందజేశారు. అలాగే ఆ గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి విద్యాసాగర్ కూతురు వల్లందాసు నిశిత రూ. 5వేల నగదు ప్రోత్సాహాన్ని అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత చదువుల్లో కూడా శ్రద్ధగా రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, మాజీ సర్పంచి మర్రి జలెందర్



రెడ్డి, మాజీ ఉపసర్పంచి నూతి సత్యశ్రీవెంకటేష్ నాయకులు ముద్దసాని రమణారెడ్డి, విద్యాకమిటి మాజీ చైర్మన్ ఆవుల మంజుల జానయ్య, మాజీ వైస్ చైర్మన్ నీలకంఠం నరేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పల్లపు బుద్ధుడు జన్మదిన వేడుకలు

**చిట్యాల రూరల్, జూన్ 15, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు జన్మదిన వేడుకలను శనివారం ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆయన మిఠాయిలు పంపిణీ చేశారు. విద్యార్థులు, నాయకులు బుద్ధుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్ళు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని తన సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు కోనేటి యాదగిరి, గ్రామశాఖ అధ్యక్షులు చెరుకు సైదులు,



మాజీ ఎంపిటిసి సభ్యుడు పోలగోని స్వామి, సోషల్ మీడియా ఇంచార్జి పట్ల జనార్ధన్, కురుపాటి లింగయ్య, బొడ్డు శ్రీను, జన్నపాల శ్రీను, రూపని యాదయ్య, మేడబోయిన శ్రీను, గంగాపురం వెంకన్న, పాకాల దినేష్, బోయ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలలో మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించిన ట్రావెన్‌కోర్ బోర్డు



–అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి

**నార్కట్‌పల్లి, జూన్ 15 ప్రభాతవార్త** శబరిమలలో తెలుగు రాష్ట్రాలనుండి వచ్చే వారే కాకుండా దేశ నలుమూలలనుండి వచ్చే భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు చర్యలకు శ్రీకారం చుట్టినట్లు అఖిలభారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి సెంట్రల్ కమిటి అధ్యక్షుడు రాజ్ దేశ్పాండే తెలిపారు.ఒంగోలులో జరుగనున్న కార్యక్రమానికి వెళుతూ శనివారం ఆయన మార్గమధ్యంలో నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని వివేరా హోటల్ వద్ద కాసేపు సేద తీరడానికి ఆగినప్పుడు విలేకరులతో మాట్లాడారు.గతంలో తమ సమితి నుండి కేరళ ముఖ్యమంత్రి పినరై విజయన్‌కి ఇచ్చిన వినతిపత్రంపై బోర్డు ఇప్పుడిప్పుడే స్పందించి అన్ని వసతులు కల్పించేందుకు శ్రీకారం చుడుతుందని సమాచారం అందినట్లు అన్నారు.వచ్చే మండల, మకరవిళక్కు సీజన్‌లో అయ్యప్పస్వామి వారిని దర్శించుకునేందుకు ఎదురుచూసే వారికి దేవస్థానం శుభవార్త చెప్పిందని తెలిపారు.రోజుకు కనీసం 50 వేల మంది భక్తులు వర్చువల్ క్యూబుకింగ్ విధానం ద్వారా టికెట్ బెకింగ్ చేసుకుని స్వామి వారిని దర్శించుకునే విధంగా చర్యలు చేపట్టారని, గతంలో 10 రోజుల ముందు మాత్రమే అందుబాటులో ఉండే బుకింగ్ ఇప్పుడు మూడు నెలల ముందు నుండే అందుబాటులోకి వచ్చేటట్లు ఏర్పాట్లు చేస్తున్నారని,భక్తులకు పరిసర ప్రాంతాలలో ఎటువంటి ఇబ్బందులు కలిగినా బోర్డు బాధ్యత వహిస్తుందని అందుకు టికెట్ బుకింగ్ సమయంలోనే రూ.10 అదనంగా తీసుకుని వారికి 10 లక్షల జీవిత భామీను జారీ చేయనున్నట్లు సమాచారం అని తెలిపారు.స్వామి ని దర్శించుకోడానికి వచ్చే మహిళలు,చిన్నారులకొరకు ప్రత్యేక క్యూలైన్లు, దివ్యాంగుల కొరకు అప్పం, అరవణ్ణ ప్రసాదం కౌంటర్లను, భక్తులను లెక్కించేందుకు అరవణ ప్లాంట్ వద్ద కౌంటింగ్ సెన్సార్‌లను ఏర్పాటు చేయనున్నట్లు కూడా తెలిపారు. సమావేశంలో సంస్థ గౌరవ సలహాదారులు కేశవ్, గురుస్వామి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెందోట సోము, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరి పజ్జూరి యాదయ్య, హైద్రాబాదు ప్రచార కార్యదర్శి సతీష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## లింగమ్మకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే వీరేశం

**నార్కట్‌పల్లి, జూన్ 15 ప్రభాతవార్త** ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందిన మండలంలోని షాపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సిద్దగోని స్వామి గౌడ్ మాతృమూర్తి సిద్దగోని లింగమ్మ దశదిన కర్మ సందర్భంగా నకారేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం కార్యక్రమానికి హాజరయి ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ సంతాపాన్ని తెలిపి పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి, మాజి జడ్‌పిటిసి అలుగుబెల్లి రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు బండ విద్యాసాగర్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు .ఎరిపోతుల భరత్, సట్టు సత్తయ్య,నిమ్మనగోటి వెంకన్న, ప్రజ్ఞాపురం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## సజావుగా పిహెచ్‌డీ ప్రవేశ పరీక్ష

**నార్కట్‌పల్లి, జూన్ 15 ప్రభాతవార్త**



మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం మొట్టమొదటి సారిగా నిర్వహించిన పిహెచ్‌డి ప్రవేశ పరీక్షను సమర్ధవంతంగా నిర్వాహించామని అడ్మిషన్స్ డైరెక్టర్ ఆకుల రవి తెలిపారు.వివిధ సబ్జెక్టుల్లో పిహెచ్‌డి చేరేందుకు 399 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 334 మంది హాజరయ్యారని ఆయన తెలిపారు.ఆర్ట్స్ కళాశాల కేంద్రంగా జరిగిన పరీక్షను రెండు విడతలుగా నిర్వహించారు.ప్రవేశ పరీక్ష ప్రాథమిక కీని ఈ నెల 21న, తుది కీని జూలై 2న విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు.పరీక్ష నిర్వహణను రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, ఓఎస్‌డి ఆచార్య అంజిరెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ రెడ్డి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ మరియు సూపరింటెండెంట్ కే.అరుణప్రియ పర్యవేక్షించారు.




## రోగులకు పండ్ల పంపిణీ

**చిట్యాల, జూన్ 15, ప్రభాతవార్త:**



తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు పల్లపు బుద్ధుడు పుట్టినరోజు సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోనేటి యాదగిరి, గ్రామశాఖ అధ్యక్షులు చెరుకు సైదులు, మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి, జనార్ధన్, కురుపటి లింగయ్య, బొడ్డు శ్రీను, జన్నపాల శ్రీను, రూపని యాదయ్య, మేడబోయిన శ్రీను, గంగాపురం వెంకన్న, పాకాల దినేష్, బోయ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**చిట్యాల, జూన్ 15, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన సందర్భంగా జిల్లా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ శ్రీశైలం హైదరాబాదులోని ప్రజాభవన్‌లో కలిసి పూల బొకెను అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.



## ఎపి మంత్రికి ఘన సన్మానం

**నార్కట్‌పల్లి, జూన్ 15 ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ మరియు సమాచార శాఖామాత్యులుగా నియమింపబడిన కొలను పార్ధసారధి యాదవ్‌ను నల్లగొండ జిల్లా యాదవ సంఘం మాజి అధ్యక్షుడు దూదిమెట్ల సత్తయ్య యాదవ్ శనివారం శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఆయన వెంట కొలను ప్రదీప్ రెడ్డి, తరుణ్ రెడ్డి, పవన్ రెడ్డి, వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచారం చేసి చంపిన నిందితులనున కఠినంగా శిక్షించాలి

**నార్కట్‌పల్లి, జూన్ 15 ప్రభాతవార్త** కొమురంభీం జిల్లా అసిఫాబాద్‌కు చెందిన దంపతులు తమ జీవనాధారం కోసం కాట్నవల్లి గ్రామంలోని మిల్లులో ఉపాధి కొరకు అక్కడికి వచ్చి రేకుల షెడ్డులో నివాసం ఉంటున్న వారి కూతురుని రాత్రి 11 గంటల సమయంలో బీహార్ రాష్ట్రానికి చెందిన వినోద్ మాజే అనే నరాంతకుడు ఎత్తుకు వెళ్ళి అత్యాచారం చేసి హత్య చేసిన దుర్మార్గుడిని కఠినంగా శిక్షించి బహిరంగంగా ఎన్కౌంటర్ చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లె పరమేశ్ డిమాండ్ చేశారు.బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, వారికి 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఉప్పలమ్మ గుడి గోపురాన్ని కూల్చిన వారిని అరెస్టు చేయాలి

## హిందూ సంఘాలు ధర్నా

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

పట్టణంలోని మీనా నగర్‌లో గల భారత్ థియేటర్ ఎదురుగా ఉన్న ఉప్పలమ్మ గుడి గోపురాన్ని ధ్వంసం చేసిన దుండగులను అరెస్టు చేయాలని శనివారం హిందూ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు మల్లికార్జున్ మాట్లాడుతూ.. సుమారు 60 సంవత్సరాల నుండి భక్తులు పూజలు నిర్వహిస్తున్నారని, అప్పట్లో పరిసర ప్రాంతాలలో ఉన్న వ్యవసాయదారులు పండించిన ధాన్యాన్ని అమ్మవారికి నైవేద్యంగా వండిపెట్టి బోనం సమర్పించేవారని గుర్తు చేశారు.. దేవాలయాల కమిటీ ఆధ్వరనంయలో ఆదివారం పట్టణ ప్రజలందరూ ఉప్పలమ్మ గుడి దగ్గరికి వచ్చి దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని ప్రతి ఒక్కరూ తీర్థ ప్రసాదాలు స్వీకరించి భోజన తాంబూలాలు చేసి అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో విహెచ్పి



పట్టణ అధ్యక్షుడు కేమోజు మల్లికార్జున్, పోలా శ్రీనివాస్ గోప్త, భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నాపురం బలరాం, పట్టణ ప్రధాన కార్యదర్శి రత్నాపురం శ్రీశైలం, హిందూ దేవాలయాల పరిరక్షణ సభ్యులు, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సుర్వి శ్రీనివాస్ గౌడ్, పూస శ్రీనివాస్, దేవరకొండ నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలకు సిద్ధం కావాలి

### -సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వీరయ్య

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:






కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలు ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎస్.వీరయ్య పిలుపునిచ్చారు. శనివారం సీపీఎం పార్టీ భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని వైయస్సార్ ఫంక్షన్ హాల్‌లో రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం గతం కంటే ప్రజా ఆదరణ తగ్గిందని, సీట్లు తగ్గినాయని, తగ్గడానికి కారణాలు బీజేపీ ప్రభుత్వం అవలంబించిన ప్రజా వ్యతిరేక విధానాలని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఆరు నెలలు పూర్తవుతున్నా ఇచ్చిన హామీలు అమలు చేయలేదని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మంగ నరసింహ, మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, మేక అశోక్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన బీసీ నేత జూకంటి ప్రవీణ్

రాజాపేట ప్రభాతవార్త:



సీనియర్ జర్నలిస్ట్ తిప్పారం కనకయ్య మాతృమూర్తి తిప్పారం పార్వతమ్మ ఇటీవల మరణించగా శనివారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్, జర్నలిస్టు సంఘ నేతలు చీర మహిపాల్, మీస వెంకటేశంలతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. పేదరికాన్ని సైతం లెక్కచేయకుండా తాను నమ్ముకున్న జర్నలిజం ద్వారా సమాజ హితం కోసం పాటుపడుతున్న తిప్పారం కనకయ్య కుటుంబానికి రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం, జర్నలిస్టు సంఘాలు, ప్రజా సంఘాలు అండగా ఉంటాయన్నారు

## మహిళా సంఘం ఆధ్వర్యంలో బడిబాట

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని వర్కట్‌పల్లి గ్రామంలోని మండల ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం మహిళా సంఘం ఆధ్వరనంయలో బడి-బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. బడి బయట ఉన్న పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని, విద్యార్థుల కోసం పాఠశాలలో కల్పించే సౌకర్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మీసాల సంధ్య, ఉపాధ్యాయులు మహేశ్వర్, శ్రీనివాస్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో నారీశక్తి మహిళల సామూహిక పారాయణం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శనివారం రాత్రి నారిశక్తి మహిళా సంఘం సామూహిక పారాయణం చేపట్టారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. విష్ణు సహస్రనామార్చనలు, హనుమాన్ చాలీసా, గోవింద నామాలు, శ్రీ లలిత సహస్రనామార్చనలు, పలు అర్చన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాళ్ల పద్మ, బిర్రు భాగ్యలక్ష్మి, రాపాక భాగ్యలక్ష్మి, పెంట రజిత భాయి, బచ్చలి అనిత, చామకూర అరుణ, బి.హిమ వర్షా, చిన్నం జయశ్రీ, మోక్ష తదితరులు ఉన్నారు. గ్రామ, ప్రజల క్షేమం కోసం ప్రతి శనివారం పారాయణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నారిశక్తి మహిళలు చెప్పారు.



# యాదాద్రి భువనగిరి వార్త

## ఎమ్మెల్యే సమక్షంలో కిరణ్ జన్మదిన వేడుకలు

ఆలేరు ప్రభాతవార్త:




ఆలేరు మండల కేంద్రం మంతపురి గ్రామానికి చెందిన ఆలేరు కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు బిసా కిరణ్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫన బీర్ల ఐలయ్య సమక్షంలో ఆయన నివాసంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం కిరణ్ అభిమానులు స్థానిక ప్రభుత్వ హాస్పటల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, అష్ట ఐశ్వర్య ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. తన రాజకీయ జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెరపు సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## సాధారణ భోగిల సంఖ్యను పెంచాలి

### -సాధన సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



దేశవ్యాపతనంగా రైళ్లలో ఉన్న సాధారణ భోగిల సంఖ్యను ఐదుకు పెంచాలని, సాధన సమితి జాతీయ కన్వీనర్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ విజ్ఞప్తి చేశారు. దేశవ్యాపతన కార్యక్రమంలో భాగంగా శనివారం భువనగిరి రైల్వే స్టేషన్‌లో పవన్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైళ్లలో ఉన్న సాధారణ భోగిల పెంపు కొరకు ప్రధానమంత్రికి దేశవ్యాప్తంగా కోటి ఉత్తరాలను పంపించడం లక్ష్యంగా గాంధేయ మార్గంలో ప్రజలను చైతన్యం చేస్తూ ఉత్తరాలను పంపిస్తున్నామని తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రతిరోజు 60 కోట్ల మంది ప్రయాణికులు రైల్వేల ద్వారా ప్రయాణం చేస్తున్నారని, సాధారణ భోగిలో ప్రయాణించే వారి పరిస్థితి దయనీయంగా, అగమ్య గోచరంగా ఉందని, సాధారణ భోగిలను కనీసం ఐదుకు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో రోజువారి ప్రయాణం చచేసే ప్రయాణికులు శ్రీధర్, చంద్రశేఖర్, రవి, యాకయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి ఆకస్మిక సందర్శన

**రాజాపేట ప్రభాతవార్త:**
రాజాపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సందర్శన ఉన్న కారణంగా సభా వేదిక పరిశీలన, సన్నాహక సమావేశం నిర్వహించి ఎంఈఓ జంగిటి కృష్ణకి, ప్రధానోపాధ్యాయులు బూర్గు మహేందర్ రెడ్డిలకు సభా నిర్వహణకు సంబంధించి పలు సూచనలు చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం కింద పాఠశాలలో జరుగుతున్న పనుల పరోగతిని, మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. తరగతి గదిలో పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించి వారికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూర్గు మహేందర్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి జంగిటి కృష్ణ, సీఎంఓ పెసరు లింగారెడ్డి, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కిరణ్మయి, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.





## వలస కూలీ మృతికి కారకులెవరు..?

### భద్రత, రక్షణ చర్యలు లేకపోవడంతో విద్యుత్ షాక్‌తో మృతి

### కాంట్రాక్టర్, ఇంజనీర్ అధికారుల వైఫల్యంతో గాలిలో కలిసిన కార్మికుని ప్రాణాలు

### వలస కూలీలకు కనీస వసతులు లేనివైనం

**హుజూర్‌నగర్‌టౌన్, ప్రభాతవార్త**
గత నాలుగు రోజుల క్రిందట విద్యుత్ షాక్‌తో హుజూర్‌నగర్‌లో చనిపోయిన ఛత్తీస్‌గడ్ రాష్ట్రానికి చెందిన వలస కూలీ రాంసింగ్ బాఘేల్ మృతికి కారకులు ఎవరని వలస కూలీల కుటుంబాల వారు ప్రశ్నిస్తున్నారు. హుజూర్‌నగర్ పట్టణ పరిధిలో ముక్యాల బ్రాంచ్ ఎన్‌ఎస్‌పి కెనాల్‌లో జరుగుతున్న లైనింగ్, ఆధునీకరణ పను ల కోసం కొంత మంది కాంట్రాక్టర్లు ఛత్తీస్‌గడ్ రాష్ట్రానికి చెందిన వలస కూలీలను తీసుకొచ్చి పనులు నిర్వహిస్తున్నారు. అయితే ఈ పనులు నిర్వహించే సందర్భంలో కార్మికుల భద్రత, రక్షణ చర ్యలు పట్టించుకోకపోవడం వల్ల ఈనెల 11న విద్యుత్ షాక్‌తో కూలీ రాంసింగ్ బాఘేల్ అక్కడికక్కడే చనిపోయాడు. అయితే కార్మికుడు చనిపోయిన విషయాన్ని ఎవరికీ తెలియకుండా గుట్టు చప్పుడు కాకుండా చనిపోయిన కూలీ మృతదేహానికి ఆగమేఘాల మీద పోస్టుమార్టమ్ నిర్వహించి వెంట నే ఆ మృతదేహాన్ని ఛత్తీస్‌గడ్ రాష్ట్రానికి తరలించడం వెనుక మతలబు ఏమిటని హుజూర్‌నగర్‌లో పలు కార్మిక సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు.

స్తానికంగా కూలీలు అందుబాటులో ఉన్న ఇతర రాష్ట్రాల నుంచి కూలీలను తీసుకొచ్చి పని చేయడం వెనుక రహస్యమేమిటని వారు ప్రశ్నిస్తున్నారు. తోటి కార్మికులు, కూలీలు ఇతర రాష్ట్రాల నుంచి తక్కువ కూలీకి తీసుకొచ్చి రోజుకు రూ.300 నుంచి రూ.400లు మాత్రమే ఇస్తూ వారి శ్రమను దోపిడీ చేస్తూ మరోవైపు స్థానిక కూలీలకు పని లేకుండా చేస్తున్న అధికారులు, కాంట్రాక్టర్లపై కార్మిక నాయకులు కన్నెర్ర చేస్తున్నారు. తీసుకొచ్చిన కూలీలకు కనీస వసతులు లేక మండే ఎండల్లో కూలీలు పడుతున్న వెతలు పట్టించుకోవడం లేదని వారు అంటున్నారు. స్థానికంగా కూలీలతో పని చేయించుకునేటప్పుడు ప్రమాద జాగ్రత్తలు తీసుకోకుండా కాలువ ఆధునీకరణ పనులు చేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్య తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. దాదాపు 200 మందికి పైగా ఛత్తీస్‌గడ్ కార్మికులు ఈ కాలువ పనుల్లో పని చే స్తున్నట్లు కార్మికులు తెలుపుతున్నారు. అయితే ఇక్కడ పని చేస్తున్న కార్మికులకు కనీస వసతులు కల్పించాల్సి న బాధ్యత పక్కన పెడితే పని కోసం వచ్చిన కార్మికులు మృత్యువాత పడుతుంటే ఇక్కడ పనిచేయడానికి కార్మికులు, కూలీలు భయపడుతున్నట్లు తెలుస్తుంది. పని పూర్తికాకుండా వెళితే ఇన్ని రోజులు చేసిన పనికి డబ్బులు ఇచ్చేది లేదంటూ కాంట్రాక్టర్లు బెదిరిస్తున్నట్లు పేరు చెప్పడానికి ఇష్టపడని ఒక చత్తీస్‌గడ్ కార్మికుడు పేర్కొన్నాడు. ఇంత జరుగుతున్న సంబంధిత నీటిపారుదల శాఖ ఇంజనీర్, అధికారులు తమకేమీ పట్టనట్లుగా కాం ట్రాక్టర్ ఇచ్చే ముడుపులు తీసుకుంటూ వలస కూలీల రక్షణ, వసతి సౌకరా ్యలు గాలికొదిలేశారు. దీనివల్ల కాలువ పనుల్లో కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యంగా మారడంతో ఇలాంటి ప్రమాదాలు మరోసారి జరిగితే వలస కూలీల బతుకులు గాలిలో కలిసిపోయే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరిచి వలస కూలీ మృతికి కారణాలు తెలుసుకొని అతని కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు. అంతేగాకుండా ఇక ్కడ పనిచేస్తున్న వలస కూలీల భద్రతతోపాటు వారికి కావలసిన కనీస సౌకర్యాలు న్యాయబద్ధంగా ఇవ్వాల్సి న కూలీ లేదా వేతనం ఇవ్వాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి.







## పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ కరపత్రం ఆవిష్కరణ

### ఆవిష్కరించిన ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



**వలిగొండ ప్రభాతవార్త:**
మండలంలోని వెంకటాపురం గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మత్స్యగిరి లక్ష్మీనర్సింహ స్వామి దేవస్థాన అనుబంధ దేవాలయం పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ కరపత్రాన్ని శనివారం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హైదరాబాద్ ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ నెల 20 నుండి 24 వరకు నిర్వహించడం జరుగుతున్నందున గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయం ఈవీ ఎస్.మోహన్‌బాబు, అర్చకులు, సిబ్బంది, గ్రామస్తులు కొమ్మారెడ్డి, నరేష్ రెడ్డి, కొత్త వెంకటేశం, జక్కుల రోషయ్య తదితరులు పాల్గొన్నారు.

## మొక్కుబడిగా ఉపాధి పెండింగ్ పనులపై ఎంక్వయిరీ




**శాలిగౌరారం ప్రభాతవార్త:**
నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలంలో శుక్రవారం 12వ, 13వ విడత సామాజిక తనిఖీ వెల్లడైన రన్నింగ్ పనులు నేటికీ పూర్తికాలేదని ఎంక్వయిరీ ఆఫీసర్ ఉపేందర్ రెడ్డి విచారణ చేపట్టారు. గత కొంతకాలంగా ఉపాధి హామీలో పూర్తిస్థాయిలో పనులు జరగకపోవడం దానికి నిదర్శనం 12వ, 13వ సామాజిక తనిఖీలలో అనేక అవకతవకలు బయటపడినాయి. ఈ పనులపై శుక్రవారం విచారణ చేయగా కొన్ని పనులు మాత్రమే కంప్లైంట్ చేసి ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. దీనికంతటికి ఇక్కడ ఉన్న ఉపాధి హామీ సిబ్బంది పూర్తిస్థాయిలో పనులు చేయకపోవడం కారణమని తెలియజేస్తుంది. గత మూడు సంవత్సరాల క్రితం పెండింగ్‌లో ఉన్న నేమ్ బోర్డ్స్ నేటికీ పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయకపోవడం విచారంగా ఉంది. మండల కేంద్రంలోని కార్యాలయంలో జరిగిన ఎంక్వయిరీలు అనేక పనులు పెండింగ్‌లో ఉన్నాయని, వారపు రోజుల్లో పూర్తి చెయ్యాలని విచారణ అధికారిగా వచ్చిన నల్గొండ క్లస్టర్ డిఆర్డిఏ ఏపీడీ ఉపేందర్ రెడ్డి ఉపాధి హామీ మండల అధికారులకు తెలిపారు. గత మార్చి 27న ఒక దఫా ఎంక్వయిరీలు అనేక పనులు పెండింగులో ఉన్న విషయం తెలిసిన ఆ పనులను నేటికి పూర్తిస్థాయిలో జరగలేదు. ఈ విచారణ అధికారి విచారణ చేయడం తప్ప అధికారులపైన చర్యలు తీసుకోకపోవడం వింతగా ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు శాలిగౌరారం మండలంలోని ఉపాధి హామీ పనులలో గత మూడు నాలుగు సంవత్సరాల కాలం నుండి పెండింగ్‌లో ఉన్న పనులను వారం రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను మందలించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ క్లస్టర్ ఏపీ డి.నరసింహారావు, శాలిగౌరారం ఎంపీడీవో రేకల లక్ష్మయ్య, ఏపీ ఓ.జంగమ్మ, ఈసీ వెంకటాచారి పాల్గొన్నారు.

## కొండమడుగులో.. ఘనంగా పెద్దమ్మ తల్లికి బోనాలు

### పెద్దమ్మ తల్లి దేవాలయంలో ఎంపీ ఈటెల ప్రత్యేక పూజలు

**బీబీనగర్, జూన్ 15 ప్రభాతవార్త**
బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో గల పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవాల సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ శనివారం ఆలయంను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆద్వర్యంలో ఈటెల రాజేందర్‌ను ఘనంగా సన్మానించారు. గ్రామాన్ని అమ్మవారు చల్లగా చూడాలని వేడుకున్నారు. వార్షికోత్సవ సందర్భంగా శనివారం అమ్మవారికి ముదిరాజ్ కులస్తులు పెద్ద ఎత్తున బోనాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. బోనాల ఉత్సవాల సందర్భంగా వాకిటి కరుణ రాంరెడ్డిల జ్ఞాపకార్థం వారి కుమారుడు వాకిటి సత్యనారాయణరెడ్డి, వాకిటి హరిక్రిష్ణరెడ్డిలు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం పోతరాజుల విన్యాసంతో అమ్మవారికి తొట్టెల ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యరకమంలో ఘట్కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి బాషబోయిన పెంటయ్య ముదిరాజ్, ఆలయ కమిటీ చైర్మన్ అరిగె వెంకటేశం, ఉపాధ్యక్షులు పెంటబోయిన రాము, ప్రధాన కార్యదర్శి కనకబోయిన నాగరాజు, కుల పెద్దలు పొన్న మహేష్, పెంటబోయిన నరసింహ, మత్స్య పారిశ్రామిక సంఘం చైర్మన్ భువనగిరి బాలయ్య, కనకబోయిన గోపాల్, ఆరుమూళ్ల యాదగిరి, పెంటబోయిన పెంటయ్య, ఆరుమూళ్ల జహాంగీర్, పొన్న శ్రీనివాస్, పెంటబోయిన వేణు, బాషబోయిన రమేష్, పెంటబోయిన ఎట్టయ్య, కనకబోయిన రాజమల్లేశం, భువనగిరి రాము, కనకబోయిన నవీన్, బాలరాజు, బాలనర్సింహ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యనందించడమే ప్రభుత్వ

## -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

*మిర్యాలగూడ, జూన్ 15 ప్రభాతవార్త*





ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యనందించడమే ప్రభుత్వ లక్ష్యమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. శనివారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని బకాల్‌వాడ పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూతెలంగాణ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్‌మీడియంలో కార్పొరేట్‌స్థాయి విద్యనం దిస ్తుందన్నారు. పేద మధ్య తరగతి వర్గాలసంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పాఠశాలలో తాగునీరు, టాయిలెట్స్ సమస్యలపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వెంటనే పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే అదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ బాలాజీనాయక్, ప్రధా నోపా ధ్యాయులు కరుణాకర్‌రెడ్డి, లీగల్ లిటరసీక్లబ్ ఇంచార్జి కస్తూరి ప్రభాకర్, ఉపాధ్యాయ బృందం పద్మావతి, నాగరాణి, సైదమ్మ, యాదగిరిరెడ్డి, అని ల్‌కుమార్, రహీం, డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి,తలకొల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# న్యాయవాద వృత్తిలో షెడ్యూల్డ్ కులాల వారికి అవకాశాలు

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

2024–25 విద్యా సంవత్స రానికి గాను న్యాయవాద వృత్తిలో మూడు సంవత్స రములు శిక్షణ కొరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఎస్‌సీ కులానికి చెందిన న్యాయవాద పట్టభద్రుల, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ, యాదాద్రి భువనగిరి జిల్లా తరపున దరఖాస్తులను కోరారు. ఈ శిక్షణఖు న్యాయశాస్త్రంలో డిగ్రీ ఉత్తీర్ణులై, తల్లిదండ్రుల వార్షిక ఆదాయము రూ.2లక్షలకు మించిన ఎస్‌సీ అభ్యర్థులు అర్హులు, శిక్షణ కాలములో నెలకు రూ.3వేలు చొప్పు స్టైఫండ్, పుస్తకముల, కంప్యూటర్, ఫర్నీచర్, లాయర్ డ్రస్ కొనుగోలు కొరకు ఒకసారి మాత్రమే రూ.50వేలు చెల్లించబడును, దరఖాస్తులు సమర్పించటకు చివరి తేదీ జూలై 6 కాగా ఆన్‌లైన్ నందు దరఖాస్తు చేసుకోగలరు.

# విజేత కళాశాలలో జాబ్‌మేళ

## నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే లక్ష్యం

## ప్రిన్సిపల్ తెడ్ల ధనుంజయ

*మిర్యాలగూడ, జూన్ 15 ప్రభాతవార్త*



యువత ఉపాధి కల్పన దిశగా జాబ్‌మేళాలు నిర్వహిస్తున్నట్లు విజేతడిగ్రీకళాశాల ప్రిన్సిపల్ తెడ్ల ధనుంజయ అన్నారు. శనివారం ఎంఎస్ఎన్ లేబరేటరీ అధ్వర్యంలో జాబ్‌మేళా ఏర్పాటు చేయగా 25మంది ఇంటర్మీడియట్ విద్యార్థతతో, 16మంది డిగ్రీ విద్యార్థతతో జాబ్‌మేళాలో పాల్గొన్నట్లు తెలిపారు.19మంది ఇంటర్మీడియట్ విద్యార్థతతో, 14, మంది డిగ్రీ విద్యార్థతతో జాబ్‌మేళాలో ఎంపికైనట్లు అయన తెలిపారు.ఎంపికైన వారికి నియామకపత్రాలుఅందజేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తూ వారి జీవితాలలో వెలుగులు నింపుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లెక్చరర్లు కె.మధు,పి.స్వామినాయక్, డి.బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజుల దోపిడి అరికట్టాలి

## రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్

*మిర్యాలగూడ, జూన్ 15 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడిని అరికట్టాలని బిసి యువజన సంఘం రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్‌తిరుమలగిరి అశోక్ అన్నారు. ఈ మేరకు శనివారం మిర్యాలగూడ ఆర్డీఓ శ్రీనివాస్‌రావు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్దంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ విక్రయిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పట్టణ యువజన సంఘం అధ్యక్షులు చిలకల మురళీయాదవ్ మాట్లాడుతూ ఒక్కో విద్యార్థి నుంచి తరగతులను బట్టి రూ.3వేల నుండి 6వేల వరకు పుస్తకాల కోసం, యూనిఫామ్‌కు రూ.5వేల నుండి 7వేల వరకు వసూలు చేస్తున్నారని, ప్రభుత్వం ఎన్ని నిబంధనలు తెచ్చినా మా రూల్ మాదే, అంతా మా ఇష్టం అన్నట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఇలాంటి వారిపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పొలిశెట్టి అజయ్‌కుమార్, గంగాధర్, సిద్దంరాజు, ఉపేందర్,నరేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీ అధ్యక్షులు బొంతు సుధాకర్ ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్నకు సన్మానం

*రాజాపేట ప్రభాతవార్త:*



ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిచిన తీన్మార్ మల్లన్న రాజాపేట మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు బొంతు సుధాకర్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ రాజాపేట మండల అధ్యక్షులు బొంతు సుధాకర్, గంగు భావానంద్ రెడ్డి, గడమల యదేందర్, కొండపాక లాలు యాదవ్, కొండపాక మధు యాదవ్, మీస కరుణాకర్, బొంత ప్రవీణ్, నంగునూరు నరేష్ గౌడ్, నంగునూరు మనీ గౌడ్, చాడ బంగారి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులో పఠనాశక్తి పెంచాలి

## ప్రథమ్ సంస్థ స్టేట్‌హెడ్ రాంబాబు

*మిర్యాలగూడ, జూన్ 15 ప్రభాతవార్త*



విద్యార్థులు విద్యలో రాణించేందుకు వారిలో పఠనాసక్తిని పెంపొందించాలని ప్రథమ్ సంస్థ సేట్‌హెడ్ రాంబాబు అన్నారు.పఠనాసక్తి పెంచేలా ప్రథమ్ సంస్థ తరుపున మిర్యాలగూడ మండల పరిధిలోని 8 ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు ఉచిత కథల పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.అనంతరం విద్యార్థులు విద్యలో అభివృద్ధి చెందడానికి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సంస్థప్రతినిధులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ హెడ్ సుధాకర్, పాఠశాల చైర్మన్ నాగమణి, హైస్కూల్ ఇంచార్జి వెంకట య్య ,ప్రధానోపాధ్యాయులు మారోజు వెంకటేశ్వర్లు, జిల్లా కో–అర్డినేటర్ అనసూయ, మండల కో–అర్డినేటర్ మమత, ఉపాధ్యాయులువెంకటేశ్వర్లు, ఉపేందర్, రేణుక, అనుజ తదితరులు పాల్గొన్నారు.

# పాముకుంట హై స్కూల్ గెజిటెడ్ హెచ్ఎంగా చందా రమేష్ గుప్తా

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండలం పాముకుంట ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా చందా రమేష్ గుప్తా నియమితులయ్యారు. శనివారం ఈ సందర్భంగా ఆయన వివరాలు తెలిపారు. పదోన్నతిపై కొండమడుగు ఉన్నత పాఠశాల నుండి పాముకుంట ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా బదిలీ అయినట్లు తెలిపారు. అందరి సహకారంతో పాఠశాలలకు వస్తున్న విద్యార్థులకు లక్ష్యం నెరవేరే విధంగా తోటి ఉపాధ్యాయులతో కలిసి కృషి చేయనున్నట్లు చందా రమేష్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, రాజాపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్, చందా రమేష్ గుప్తను అభినందించారు.

# పోలీస్ కళాబృందంచే సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

*తుంగతుర్తి, జూన్ 15 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని ఎస్పీ ఆదేశాల మేరకు సీఐ శ్రీను నాయక్, ఎస్ఐ ఏడుకొండల్ ఆధ్వర్యంలో కళాబృందం చేత సెల్‌ఫోన్ మైనర్లకు దూరంగా ఉంచాలని అలాగే చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తల్లిదండ్రులు తీసుకుని ప్రమాదాలు నివారించాలని కోరారు. చిన్న పిల్లలకు సెల్‌ఫోన్ ఇవ్వడం వల్ల జ్ఞాపక శక్తి తగ్గి వివిధ అనారోగ్యాలకు దారితీస్తుందని తెలిపారు. ఇకనైనా తల్లిదండ్రులు మేలుకుని భావితరాలకు జీవిత పాఠాలు నేర్పి చెడు మార్గంలో వెళ్లకుండా వారి పర్యవేక్షణలో తగు సమయం కెటాయించి జాగ్రత్త తీసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కళాబృందం, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తేలికపాటి వర్షానికే చెరువును తలపిస్తున్న రోడ్డు

## అస్తవ్యస్తంగా మారిన ప్రధాన రహదారి
## ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానికులు
## పట్టించుకోని సంబదిత అధికారులు

*రామన్నపేట, జూన్15 ప్రభాతవార్త*

చిట్యాల-భువనగిరి వైపు వెళ్ళే ఆర్ అండ్ బి ప్రధాన రహదారి విస్తరణలో భాగంగా పట్టణంలోని ఎస్సీ కమ్యూనిటీ హాలు నుండి రామన్నపేట-సిరిపురం వైపుకు వెళ్ళే రోడ్డు వరకు సుమారు సంవత్సర కాలంగా పనులు జరుగుతూనే ఉన్నాయి. ఈ పనుల్లో గుత్తేదారు కనీసం ప్రమాణాలు పాటించకుండా పనులు అస్తవ్యస్తంగా చేయడంతో ఇక్కడి స్థానికులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదర్కొంటున్నారు. ఇటీవల గుత్తేదారు చేపడ్తున్న పనులపై సంబందిత అదికారుల పర్యవేక్షణ కొరవడిందని స్థానికంగా పెద్ద ఎత్తున ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కాగా రోడ్డు విస్తరణ పనుల్లో ప్రమాణాలు పాటించకపోవడంతో తేలికపాటి వర్షానికే పలుచోట్ల రోడ్డు చెరువును తలపిస్తున్నాయి. ఇటీవల కురిసిన వానకు కెనరా బ్యాంకు, ఏ.పి.జి.వి.బి బ్యాంకు, చాపల మార్కెట్



ఎదురుగానే రోడ్డుపై నీరు నిలిచిపోయి ప్రయాణికులను, బ్యాంకు వినియోగదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసింది. వాహనదారులకు రాకపోకలకు ఇబ్బంది కావడంతో పాటు, పాదచారుల ఆవేదన వర్ణనాతీతంగా మారింది. ఇంత జరుగుతున్నా ఆర్ అండ్ బి శాఖ డి.ఈ, ఏ.ఈలు కనీస చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. ఇప్పటికైనా వారు అందుబాటులో ఉంటూ రోడ్డు పనులను ప్రమాణాలు పాటిస్తూ కొనసాగేలా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# పంచాయతీలకు నిలయంగా రైతు వేదిక ప్రాంగణం

## చోద్యం చూస్తున్న వ్యవసాయ అధికారులు

*పెన్‌పహాడ్,15జూన్,(ప్రభాతవార్త):*

మండల కేంద్రంలో రైతుల సమావేశం కోసం ఏర్పాటు చేసిన రైతు వేదిక ప్రాంగణం పంచాయతీలు గొడవలకు తీర్మాణాలు చేసే నిలయంగా మారింది. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుకు సంబందించిన పంచాయతీలు, తగాదాలు పోలీస్ స్టేషన్‌కు ఎదురుగా ఉన్న రైతు వేదిక ప్రాంగణంలోనే చేస్తున్నారు. మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులను అందించిన ఫిర్యాదుదారులందూ పంచాయతీల పరిష్కారం కోసం పోలీస్‌స్టేషన్‌కు వస్తే పెద్దమనుషుల సమక్షంలో సమస్యలు పరిష్కరించుకోవాలని పోలీసులు సూచించడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎటువంటి షెల్టర్ లేకపోవడంతోపాటు ఎండకాలం కావడం మూలంగా ఎదురుగా ఉన్న రైతు వేదిక ప్రాంగణాన్నే పంచాయతీ పరిష్కారాల నిలయంగా మార్చుకున్నారు. దీంతో రైతు వేదిక పంచా యతీలు, తగాదాలు, గొడవలకు నిలయంగా మారింది. ఇంత జరుగుతున్నా మండల వ్యవసాయ అధికారితోపాటు విస్తరణ అధికారులు కూడా ఎవరూ పట్టించుకోకపోవడం శోచనీయం. సంబందిత విస్తరణ అధికారులు ఎప్పుడు



వస్తున్నారు, ఎప్పుడు వెళుతున్నారో తెలియని పరిస్థితి దాపురించింది. ఈ రైతు వేదిక రైతులకు ఉపయోగకారిగా ఉండే సమావేశ మందిరంకాగా, రైతుల కోసం నిర్వహించే సమావేశాలు నెలకు ఎమి నిర్వహిస్తారో లేదో తెలియదుకానీ ప్రతి రోజు రైతు వేదిక ప్రాంగణంలో మాత్రం పంచాయతీలు, గొడవలు, తీర్మాణాలు చేసే పెద్ద మనుషులకు నిలయంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతు వేదిక నిర్మించిన ఉద్దేశాన్ని అమలు పరిచేవిదంగా మసలుకోవాలని రైతులు కోరుతున్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్తకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

*పెన్‌పహాడ్,15జూన్,(ప్రభాతవార్త):*



మండల పరిధిలోని మాచారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త గుండమల్ల నాగార్జున గత రెండు నెలలుగా కాళవాపులతో నడవలేని స్థితిలో ఉండి అనారోగ్యంతో బాధపడుతుండగా ,విషయం తెల ుసు కున్న మాజి మంత్రి,స్థానిక ఎవె ్మల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి శనివారం 15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అం దించారు. ఈ సందర్భగా నాగార్జున ఆరోగ్య పరిస్థితిని తె లుసు కున్నారు. నాగార్జున మా ట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకునే ఆపద్భాంధవుడు జగదీ ష్‌రెడ్డి అని అన్నారు. తన ఆరోగ్యం, కుంటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకుని సీనియర్ కార్యకర్తగా గుర్తుపెట్టుకుని తనకు ఆర్థిక సహాయం చేయడం పట్ల ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ఇందుకు సహకరించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నరసింహారెడ్డి, గడ్డం మురహారెడ్డి, భూక్యా చిత్తరంజన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# వేధింపుల నిరోధ చట్టంపై అవగాహన

*ప్రభాతవార్త, సూర్యాపేట:*



మహిళా శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రం వారు స్థానిక సూర్యాపేట పట్టణంలో గల సీఎంఆర్ షాపింగ్ మాల్ నందు పనిప్రదేశంలో లైంగిక వేధింపుల నిరోధ చట్టంపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మహిళా సాధికారత కేంద్రం డిస్ట్రిక్ మిషన్ కో ఆర్డినేటర్ చైతన్య మాట్లాడుతూ.. మాల్ నందు పనిచేస్తున్న మహిళలకు పని ప్రదేశంలో లైంగిక వేధింపుల నిరోధ చట్టం యొక్క ప్రాముఖ్యత తెలియజేస్తూ పదిమందికి మించి పనిచేస్తున్న ప్రతి ప్రదేశంలో ఏర్పాటు చేయవలసిన అంతర్గత ఫిర్యాదుల కమిటీ(ఎల్‌సీసీ) యొక్క అవశ్యకత దాని యొక్క పరిధిని తెలియజేయడం జరిగింది. అదేవిధంగాఆ కమిటీల పనితీరుని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎంఆర్ సాపింగ్ మాల్ మేనేజర్ సతీష్, వమిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ రేవతి వినోద్, ఫైనాన్సియల్ లిటరసి తేజస్విని, షాపింగ్ మాల్ అసిస్టెంట్ మేనేజర్ కాశీ విశ్వనాథ్, డివిజన్ మేనేజర్ సంయుక్త, సిబ్బంది పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## వైభవంగా విష్ణు సహస్రనామ పారాయణములు

*మేళ్లచెరువు జూన్ 15 ప్రభాతవార్త*

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆల యంలో శని వారం సందర్భంగా శ్రీవిష్ణు సహస్రనామ పారా యణ ములు, సహస్రనామ అర్చనలు, పంచామృత అభిషేకములు, పల్లకీ సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్య ంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, నల్లాన్‌చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు అధిక సంఖ ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో సదుపాయాలను ఉపయోగించుకోవాలి

*మేళ్లచెరువు జూన్ 15 ప్రభాతవార్త*

మండల కేం ద్రమైన మేళ్లచెరువులో శనివారం అంగన్వాడీ బడి బాట కార్య క్రమాల్లో భాగంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి. ఈ సందర్భంగా ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో 2 సంవత్సరాల నుండి 5 సంవత్సరాల వయసు గల చిన్నారులకు అనేక సౌకరా ్యలు, అనేక సదుపాయాలు ఉన్నాయని, తల్లిదండ్రులంతా తమ తమ బాల బాలికలను అంగన్వాడీ కేం ద్రాల్లో చేర్పించి సదుపాయాలు ఉపయోగించుకోవాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న ఉచిత పౌష్టికాహారం గురించి, ఉచిత విద్య, వైద ్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నాగార్జున ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి తన్నీరు ఉమేష్

### అగ్రికల్చర్ ఏఈగా ఎంపిక

*నూతనకల్,15జూన్,(ప్రభాతవార్త):*

మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థి తన్నీరు ఉమేష్ శుక్రవారం విడుదల చేసిన అగ్రికల్చర్ ఫలితాలో ఏఈ ఉద్యోగానికి ఎంపిక యా్యరు. ఏఈ ఉద్యోగాన్ని సాధించిన ఉమేష్‌కు పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్‌గౌడ్, పాఠశాల ఉపాధ్యాయిని, ఉ శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపినవారిలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజ యల క్ష్మి ,ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్, రాజే శ్వరి ,య శ్వంత్ ,వ , తదితరులు పాల్గొన్నారు.



## సంతోష్‌బాబు చేసిన త్యాగం మరువలేనిది

*ప్రభాతవార్త, సూర్యాపేట:*

దేశం కోసం కల్నల్ బిక్కుమల్ల సంతోష్ బాబు చేసిన త్యాగం మరువలేనిదని 31 తెలంగాణ బెటాలియన్ అధికారి కల్నల్ లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సంతోష్ బాబు చౌరస్తా వద్ద ఆయన విగ్రహానికి వర్ధంతి సందర్భంగా సంతోష్ బాబు సతీమణి అదనపు కలెక్టర్ సంతోషి కుటుంబ సభ్యులతో



కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. దేశం కోసం పోరాటం చేసిన సంతోష్ బాబు పేరు చరిత్రలో నిలిచిపోతుందన్నారు. నేటి యువత మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని వారిమార్గంలో నడవాలన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ డాక్టర్ వెంకటేశులు, సుబేదార్ మేజర్ మాధవరావు, రిటైర్డ్ మేజర్ శ్రీనివాసరావు, లచ్చు నాయక్, చంద్రయ్య, నాగులు, పాలకుర్తి శేషగిరి రావు, తల్లిదండ్రులు బిక్కుమల్ల ఉపేందర్ మంజుల, తల్లాడ వెంకటేశ్వర్లు దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ నిరంతర విద్యార్థిగా ఉండాలి

**-కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి**

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 15 ప్రభాతవార్త :*

టీచింగ్‌లో ఉన్నతం కావాలంటే ఎప్పుడూ నిరంతర విద్యార్థిగా ఉండాలని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ భౌతికశాస్త్ర విభాగ సెమినార్ హాల్‌లో ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్‌లాల్ అధ్యక్షతన ప్రభుత్వ పాలిటెక్నికల్ ఇంగ్లీష్, కెమిస్ట్రి, గణితం, భౌతికశాస్త్రం అధ్యాపకులకు నిర్వహించిన మూడువారాల ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ప్రోగ్రాం ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉపాధ్యాయుడు ఎప్పుడూ నిరంతర విద్యార్థి అని తెలిపారు. వేగవంతంగా వస్తున్న మార్పులు విద్యార్థి చేరడంలో ముందు వరుసలో ఉండాలని అన్నారు. తరగతి బోధనతోపాటు సమాజాన్ని కూడా చదివే విధంగా బోధన ఇతర అంశాలు ఉండాలని అన్నారు. నేర్చుకున్న నూతన



అంశాలు విద్యార్థికి చేరినప్పుడే ఇండస్ట్రియల్ ట్రైనింగ్‌కు సార్థకత అన్నారు. పరిశోధనపై కూడా దృష్టిపెట్టాలని అన్నారు. ఆచార్య టి.సవితాజ్యోత్న్న మాట్లాడుతూ రసాయన శాస్త్ర విభాగం అధిపతి అధ్యాపకులు మరింతగా ముందుండాలని అన్నారు. ఇంగ్లీష్ విభాగ అధిపతి డాక్టర్ బి.దీపా జ్యోతి మాట్లాడుతూ ఇంగ్లీష్ భాషపై పట్టుతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉంటాయని, ఆ దిశగా విద్యార్థులను తయారుచేయాలని అన్నారు. ఫిజిక్స్ విభాగ అధిపతి డాక్టర్ జి.మంజుల మాట్లాడుతూ ఇంటర్ డిస్సిప్లిన్ అప్రోచ్ అవసరం అన్నారు. గణిత శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ ఆర్.భార్గవి శర్మ మాట్లాడుతూ కృత్రిమ మేదా నేపథ్యంలో గణితం అధ్యాపకులు ముందువరుసలో ఉండాలన్నారు. ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్‌లాల్ మాట్లాడుతూ మరిన్ని విద్య విషయక ప్రోగ్రాంలకు కాకతీయ యూనివర్శిటీ ఎప్పుడూ ఆతిథ్యం ఇస్తుందన్నారు. ఉన్న వసతులు పరిశోధన అభివృద్ధిపై దృష్టిపెట్టాలన్నారు. 43మంది పాల్గొన్న ఈ ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ప్రోగ్రాంలో పార్టిసిపేన్ట్ లకు సర్టిఫికెట్‌లను ప్రధానం చేశారు. కార్యక్రమంలో నాలుగు విభాగాల పాలిటెక్నిక్ అధ్యాపకులు, బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*జనగామ టౌన్, జూన్ 15 ప్రభాతవార్త :*

విద్యుత్ సరఫరాలో అంతరాయం సందర్భంగా ఆయా ఫీడర్లలోని ప్రజలు సహకరించాలని విద్యుత్‌శాఖ ఎఎఇ రామగిరి మధు శనివారం ఒక ప్రకటనలో తెలియచేశారు. నేడు (ఆదివారం) గవర్నమెంట్ హాస్పటల్, గీతానగర్ 11కెవి ఫీడర్లలో అత్యవసర పనుల కారణంగా ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం జరుగుతుందని, ఆయా ఫీడర్ల ప్రజలు మా విద్యుత్ సిబ్బందితో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## తెలుగు విభాగంలో స్వప్నకు డాక్టరేట్

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 15 ప్రభాతవార్త :*



కాకతీయ విశ్వవిద్యాలయ తెలుగు విభాగ పరిశోధకురాలు పి.స్వప్నకు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహాచారి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ పి.స్వప్న "రావికంటి వసునందన్ వచన రచనలు-సమగ్ర అధ్యయనం" అనే అంశంపై విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య బన్న ఐలయ్య పర్యవేక్షణలో పూర్తిచేశారు. పరకాలకు చెందిన డాక్టర్ పి.స్వప్నను పలువురు బోధనా భోదనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

## తాటిచెట్టుపై నుంచి పడి గీతకార్మికుడికి తీవ్రగాయాలు

*పాలకుర్తి, జూన్ 15 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలం మల్లంపల్లి గ్రామంలో కోతి అనిల్(28) గీతవృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు చెట్టుపైనుంచి జారిపడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఈసందర్భంగా స్థానికులు గాయపడిన అనిల్‌ను హన్మకొండలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈవిషయమై మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోశాల వెంకన్న మాట్లాడుతూ నిరుపేద యువ గీత కార్మికుడు అనిల్ చెట్టుపైనుంచి పడడం బాధాకరమని, ఆయనను ప్రభుత్వం ఆదుకుని ఆర్థికసాయం అందించాలని కోరారు.

## ఎంబి తండాలో నకిలీ విత్తనాల విక్రయాలపై తనిఖీ

*రఘునాథపల్లి, జూన్ 15 ప్రభాతవార్త :*



రఘునాథపల్లి మండలంలోని మంగలిబండ తండా గ్రామంలో నకిలీ వరి విత్తనాలు విక్రయిస్తున్నారని సమాచాం మేరకు మండల వ్యవసాయ అధికారులు, పోలీస్ సిబ్బంది తనిఖీలు చేపట్టారు. శనివారం మంగళిబండ తండా గ్రామంలోని మహిళ రైతు ఇంట్లో నకిలీ వరివిత్తనాలు విక్రయిస్తున్నారని సమాచారం మేరకు మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఏఈవో కల్పన, పోలీస్ సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు. గ్రామంలోని కొంతమంది రైతులు నకిలీ వరివిత్తనాలు విక్రయిస్తున్నారని ఇచ్చిన సమాచారం మేరకు తనిఖీలు చేపట్టినట్లు మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు తమదృష్టికి తీసుకవచ్చినట్లయితే వారిపై కఠినచర్యలు తీసకుంటామని వారు తెలిపారు.

## నర్సంపేటవాసి స్వప్నకు తెలుగు సబ్జెక్టులో పిహెచ్‌డి

*నర్సంపేట, జూన్ 15, ప్రభాతవార్త*

నర్సంపేట పట్టణం రాంనగర్‌కు చెందిన పసుల స్వప్న తెలుగు సబ్జెక్టులో పీహెచ్‌డీ పట్టాను శనివారం అందుకున్నారు. రవి కంటి వసుందన్ వచనాలు- సమగ్ర అధ్యాయనం అనే శీర్షికపై అధ్యాయనం చేసినందుకు ఈ పీహెచ్‌డీ వచ్చింది. కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జి వీసీ వాకాటి కరుణ చేతుల మీదుగా శనివారం అందుకున్నారు. స్వప్న గతంలో 20 జాతీయ, అంతర్జాతీయ సెమినార్లలో పాల్గొన్నారు. పలు రచనలు పబ్లికేషన్స్ కావడం జరిగింది. స్వప్నకు పీహెచ్‌డీ రావడం పట్ల పరిశోధక విద్యార్థులు, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## స్థానికంలో బిజెపి జెండా ఎగురవేస్తాం

**-బిజెపి రాష్ట్ర నాయకుడు డాక్టర్ కాళిప్రసాద్‌రావు**

*పరకాల, జూన్ 15, ప్రభాతవార్త*



పరకాల నియోజక వర్గంలో రాభోయే స్థానిక సంస్థళ ఎన్నికలలో బిజెపి జెండా ఎగురవేస్తామని ఆ పార్టీకి చెందిన రాష్ట్ర నాయకుడు డాక్టర్ కాళిప్రసాద్‌రావు పెసరు విజయచందర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయంలో వారు శనివారం విలేకరులతో మాట్లాడారు. రానున్న స్థానిక సర్పంచ్, వార్డు మెంబర్, ఎంపిటిసి జడ్పిటిసి పురపాలక సంఘాల్లో కౌన్సిలర్ స్థానాలతో పాటు, చైర్మన్ పదవిని చేసుకుంటామన్నారు. గతంలో నాలుగు ఎంపీ స్థానాలు ఉన్న తెలంగాణలో బిజెపి ఎనిమిది స్థానాలను గెలుచుకుందని చెప్పారు. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బిజెపి విజయదుందుభి మోగిస్తుందని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో రైతుబంధు, రుణమాఫీ, ఇలాంటి ఎన్నో వాగ్ధానాలు చేసి ఇప్పటి వరకు ఎవి నెవేర్చలేదని, ప్రజలందరు కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకత ఉన్నారని అన్నారు. రాభోయే అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి 88 సీట్లు సాధించడమే మా లక్ష్యంగా వ్యవహరిస్తామని గుర్తు చేశారు. బిఆర్‌ఎస్ పాలనలో గత పది సంవత్సరాల నుండి ప్రజలను దోచుకున్న గ్యాంక్ నాయకులే తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరి మళ్లీ ప్రజలను దోచుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రాభోయే ఎన్నికల్లో ఎదురులేని పార్టీగా బిజెపి ఉంటుందని గుర్తు చేశారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ విజయ చందర్‌రెడ్డి మాట్లాడుతూ పరకాల మున్సిపాలిటీలో కాషాయజెండా ఎగురవేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని గుర్తు చేశారు. ప్రపంచ యావత్తు భారత దేశంలో బిజెపి గెలుపు కోసమే ఎదురు చూశారని గుర్తు చేశారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఎన్నికల కోడ్ పూర్తయిందని వెంటనే ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని గుర్తు చేశారు. పరకాల దామెర చెరువు ట్యాంక్ బండ్, చలివాగు చెక్‌డ్యాం, వంద పడకల ఆసుపత్రి, పరకాల మురుగు కాలవ నిర్మాణం లాంటి ఎన్నో సమస్యలు ఉన్నాయని రాభోయే వర్షాకాలంలో పరకాల పట్టణానికి వరద ముంపు ఉందని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. ప్రజల సమస్యలపై పరిష్కారం కోసం బిజెపి పార్టీ ఎప్పటికీ పోరాటం చేస్తూనే ఉంటుందని, ప్రతి సమస్యపై పరిష్కారం కోసం బిజెపి పార్టీ ఎప్పటికి పోరాటం చేస్తూనే ఉంటుందని, ప్రతి సమస్యల పరిష్కారం కోసం బిజెపి ప్రజల పక్షాన ఉంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దేవుని మేఘునాథ్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పిజయంత్‌లాల్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు బెజ్జంకి పూర్ణచారి, కౌన్సిలర్లు కొలనుపాక భద్రయ్య, సీనియర్ నాయకులు దగ్గు విజేందర్‌రావు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ ముల్కా ప్రసాద్, పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శులు నిరంజన్, కుక్కల విజయ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మేకల రాజవీరు, జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న, పరకాల మాజీ మున్సిపల్ చైర్మన్ మార్త రాజభద్రయ్య, పరకాల పట్టణ ఉపాధ్యక్షులు సంఘు పురుషోత్తం, నాగెల్లి రంజిత్, సీనియర్ నాయకులు సత్యనారాయణ, శక్తి కేంద్రం ఇంచార్జిలు, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ జాబ్‌మేళాలో 12మంది ఎంపిక



*జనగామ టౌన్, జూన్ 15 ప్రభాతవార్త :*

శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వరంగల్ వారు నిర్వహించిన జాబ్‌మేళాలో 12మంది అభ్యర్థులను ఎంపికచేసినట్లు జిల్లా ఉపాధి కార్యాలయ అధికారిణి ఉమారాణి తెలిపారు. శనివారం జనగామ జిల్లా ఉపాధి ఉపాధికార్యాలయం వారి ఆధ్వర్యంలో ఐడీఓసి కలెక్టరేట్‌లో జరిగిన జాబ్‌మేళాలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వరంగల్ వారు పాల్గొని బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటీవ్‌కు చెందిన 10 ఉద్యోగాలకు, అలాగే బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్స్‌కు చెందిన 10 ఉద్యోగాలు మొత్తం 20 ఉద్యోగాలకు జరిగిన ఇంటర్వ్యూలలో 63మంది అభ్యర్థులు పాల్గొన్నారు. ఇందులో 43మంది ఇంటర్వ్యూలో పాల్గొనగా వారిలో నుంచి 12మందిని బిజినెస్ డెవలప్‌మెంట్, ఎగ్జిక్యూటీవ్ ఉద్యోగాలకు ఫైనల్ అభ్యర్థులుగా ఎంపిక చేసుకున్నట్లు తెలిపారు. ఈ జాబ్‌మేళా కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారిణి సిహెచ్.ఉమారాణి, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వరంగల్ వారి తరుపున డివిజనల్ మేనేజర్ బి.వినయ్‌కుమార్, వరంగల్ బ్రాంచ్ మేనేజర్ బి.సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

*పాలకుర్తి, జూన్ 15 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలకేంద్రంలో ఇటీవల మృతిచెందిన గుంజే యాదగిరి కుటుంబాన్ని శనివారం పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు వడ్డెర కులస్తుల పెద్దలతో కలిసి 25కిలోల బియ్యం అందచేసినట్లు మాజీ వార్డుసభ్యులు, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు వీరమనేని హన్మంతరావు తెలిపారు. పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఆరేళ్ల బాలికపై అత్యాచారం, హత్య చేసిన నిందితుడిని ఉరి తీయాలి

## జాతీయ మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో రాస్తారోకో

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 15 (ప్రభాతవార్త)

పెద్దపల్లి జిల్లాలో ఆరేళ్ల బాలికను ఎత్తుకెళ్లి అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడిని బహిరంగంగా ఉరి తీయాలని జాతీయ మహిళ సమాఖ్య జిల్లా కార్యదర్శిదేవరం మల్లీశ్వరి అన్నారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణంలో జాతీయ మహిళ సమాఖ్య మండలి ఆధ్వర్యంలో బాలికను హత్య చేసిన నిందితుడిని శిక్షించాలని కోరుతూ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ మహిళ సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లీశ్వరి మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను, దాడులను నియంత్రించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్నారు. పెద్దపల్లిలో జరిగిన హత్య, అత్యాచారం ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకొని నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ సమాఖ్య పట్టణ అధ్యక్షురాలు దేవరం సుజాత,



ఎస్‌కె.రేష్మ, ఎస్‌కె.మీరా, ఇందిరాల సంధ్య, జడ వెంకటమ్మ, జడ లక్ష్మీ, షేక్ మీరాబి, కుర్రి వీరమ్మ, మునగ మంగమ్మ, పుల్లమ్మ, సోమగాని తిరుపతమ్మ, అమరబోయిన వీరమ్మ, రాపర్తి మంగమ్మ, కష్టాల కనకమ్మ, కోటేశ్వరమ్మ, వీరకుమారి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయంగా లక్ష మంది సభ్యులతో వాసవి క్లబ్ సేవా కార్యక్రమాలు

## అన్ని సామాజిక వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు

## వాసవి క్లబ్ గవర్నర్ రాచర్ల కమలాకర్

నేరేడుచర్ల జూన్ 15 (ప్రభాతవార్త)

అంతర్జాతీయంగా లక్ష మంది సభ్యులతో వాసవి వనితాక్లబ్‌ల ఆధ్వర్యంలో అన్ని సామాజిక వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా నిరంతర సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రాచర్ల కమలాకర్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం స్థానిక శివాలయంలో ఏర్పాటు చేసిన నేరేడుచర్ల వాసవి వనితాక్లబ్‌ల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారో మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మానవ సేవే లక్ష్యంగా సమాజంలో అట్టడుగు వర్గాల వారిని గుర్తించిఆర్థిక చేయూతనందించడమే లక్ష్యంగా వాసవి క్లబ్ శాఖోపశాఖలుగా విస్తరించి లక్షలాది మంది సభ్యులతో ప్రతి సంవత్సరం వేల కోట్ల రూపాయలతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. వాసవి క్లబ్‌లలో ఆర్యవైశ్యులు మాత్రమే సభ్యులుగా ఉన్నప్పటికీ అన్ని సామాజిక వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. సమాజంలో ఉత్తమ సేవలందించిన వాసవి క్లబ్ రాష్ట్రపతి నుండి ఉత్తమ సేవా అవార్డ్‌ను అందుకున్న ఏకైక సేవాక్లబ్ అని కొనియాడారు. మొదట వాసవి మరియు వనిత నూతన అధ్యక్షులుగా గెల్లి లక్ష్మీనరసింహారావు, గెల్లి లక్ష్మి ప్రసన్న, ప్రధాన కార్యదర్శులు జూలకంటి అశోక్, చెరుకు కవిత, కోశాధికారులు తాళ్లూరి శ్రీనివాస్,గరిణె జ్యోతిలతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఐఇసి కీర్తన ఆధ్వర్యంలో డాన్‌టు డెస్క్ కార్యక్రమంలో భాగంగా రూ.80 వేల విలువ చేసే పలు ప్రభుత్వ పాఠశాలలకు మంచినీటి ట్యాంకర్లు, వీధి వ్యాపారులకు



గొడుగులు, నిరుపేద వృద్ధులకు చేతి కర్రలు, విద్యార్థినీ విద్యార్థులకు నోటుపుస్తకాలు పంపిణీ చేశారు. ఉత్తమ సేవలందించిన పలువురు పోలీస్ కానిస్టేబుళ్లకు సన్మానం చేశారు. సోమప్ప ఆలయ కమిటీ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు విద్యార్థులకు పెన్నులు, నోటు పుస్తకాలు విరాళంగా అందజేశారు. తొలిసారిగా గవర్నర్ రాచర్ల కమలాకర్, ఐఈసి కీర్తనల రాక పురస్కరించుకొని బతుకమ్మలతో, కోలాట ప్రదర్శనతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు గెల్లా కృష్ణవేణి, ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ గరిణె అరుణకుమారి, డిస్ట్రిక్ట్ పిఆర్‌వో రాయపూడి భవాని, డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ బిక్కుమల్ల కృష్ణ, క్యాబినెట్ సెక్రటరీ వంగవీటి రమేష్, క్యాబినెట్ కోశాధికారి కలకోటలక్ష్మయ్య, జిల్లా క్యాబినెట్ కోశాధికారి పబ్బతి వేణుమాధవ్, జోన్ చైర్మన్లు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత, సోమప్ప దేవాలయ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాసరావు, మురారిశెట్టి రమేష్, ఊటుకూరి నటరాజ్, సోమప్ప దేవాలయ మాజీ అధ్యక్షులు రాచకొండ శ్రీనివాసరావు, వనితా క్లబ్ మాజీ అధ్యక్షురాలు కందిబండ నర్మద, సభ్యులు మాశెట్టి సైదయ్య, తడకమళ్ల పరమేశం, నీలా రామ్మూర్తి, దామెర సత్యనారాయణ, ఈగా చిన శ్రీనివాసరావు, ఉప్పల పుల్లయ్య, గరిణె ప్రసాద్, మాశెట్టి మోహన్, గెల్లి యోగానందం తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట ధర్నా, రాస్తారోకో

పెన్‌పహాడ్,15జూన్,(ప్రభాతవార్త):

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట వైద్య సిబ్బంది అందుబాటులో లేరని,విధుల్లో ఉండి రోగులకు అందుబాటులో లేని సిబ్బంది, డాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన పలువురు శనివారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ఆవాసం సీతారాంపురం గ్రామానికి చెందిన సిలువేరు శ్రీనివాసును కోతులు గాయపరచడంతో వైద్యం నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా,వైద్యులతోపాటు సిబ్బంది అందుబాటులో లేరని తెలిపారు.దీంతో బాధితుడి బంధువులు ,స్నేహితులు పిహెచ్‌సి ఎదుట నిరసన తెలుపుతూ ధర్నా నిర్వహించి, అనంతరం ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. మోడల్





ఆసుపత్రిగా పేరొందిన ఈ వైద్యశాలలో గత కొన్ని సంవత్సరాలుగా సరైన వైద్యం అందక రోగులు ఇబ్బందులు పడుతున్నారని, ఇవేవీ సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని, స్థానిక వైద్యురాలు,సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు.పేరుకే 24 గంటలు ఆసుపత్రి మాత్రమేనని,మధ్యాహ్నం 2 గంటలు దాటితే ఒక్కరు కూడా ఆసుపత్రిలో ఉండటం లేదని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో చిలువేరు వెంకటేష్, మెంతబోయిన మల్లేష్, తండా శ్రీకాంత్, గోపి, మచ్చ నాగరాజు, గండమళ్ల సైదులు, సందీప్, మణికంఠ, నజీర్, తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## ప్రథమ్ సంస్థ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ

హుజూర్‌నగర్‌రూరల్ జూన్ 15 (ప్రభాతవార్త)



హుజూర్‌నగర్ మండల పరిధిలోని శ్రీనివాసపురం ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రథమ్ సంస్థ తెలంగాణ రాష్ట్ర ప్రోగ్రామ్ అధికారి మంగళగిరి సుధాకర్ ఆధ్వర్యంలోవిద్యార్థులకు విద్యపై అవగాహన, గ్రంథాలయ పుస్తకాలను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోనే 10 జిల్లాలలో ప్రథమ్ సంస్థఆధ్వర్యంలో విద్యార్థులకు చదువుపై అవగాహన, విద్యాభివృద్ధికై గ్రంథాలయ పుస్తకాలను అందజేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్స్ అనసూర్య, స్వరూప, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, మంజుల, గోవింద, రామ్మూర్తి, జానీబేగం , రవికిశోర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రం ఫౌండేషన్ సేవలు మరువలేనివి

మాద్గులపల్లి (ప్రభాతవార్త):



మాజీ జెడ్పిటీసీ, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ తండు సైదులు గౌడ్ చంద్రం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని పాల్వాయి సాగర్ చంద్రం, ఫౌండేషన్ చైర్మన్ తండు సైదులు గౌడ్ జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలో పాల్వాయి సాగర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు కేక్ కట్ చేసి బాణాసంచాలు కాల్చి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పనస మహేష్ గౌడ్, కామల్ల శ్రీనివాస్, తాళ్లమల్ల విజయ్, రమేష్, నగేష్, కోటేష్, వెంకటేష్, వీరబోయిన లింగయ్య, షేక్ రహీం, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

మాద్గులపల్లి (ప్రభాతవార్త):

రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని, కల్తీ విత్తనాలను విక్రయించి మోసాలకు పాల్పడినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ మిర్యాలగూడ ఏడీఏ పోరెడ్డి నాగమణి హెచ్చరించారు. మాడ్గులపల్లి మండలంలోని పలు ఫర్టిలైజర్ దుకాణాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విత్తన స్టాక్ రిజిస్టర్లు, రసీదులు, ఇన్ వాయిస్ తదితర రికార్డులను పరిశీలించనంచారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని, లేనిచో ఎరువుల దుకాణ యజమానులపై తగిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ధీరావత్ సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.



## భట్టివిక్రమార్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి

*కొండమల్లేపల్లి, జూన్ 15 ప్రభాతవార్త:*

హైదరబాద్‌లోని ప్రజాభవన్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ శాఖల మంత్రివరు ్యలు భట్టి విక్రమార్క 63వ జన్మదినం సందర్భంగా శనివారం ప్రజాభవన్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు భారీ గజమాలతో సత్కరించి జన్మదిన శుభకాంక్షలు తెలిపిన కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి అనంతరం వారి కుటుంబ సభ్యుల సమక్షంలో 50కిలోల కేక్‌ను డిప్యూటీ సీఎం కట్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్కతో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 108రోజులు 17జిల్లాలు 30 నియోజకవర్గాలు 750 గ్రామల మీదుగా నిర్విరామంగా 1350కిలోమీటర్ల పాదయాత్ర పూర్తిచేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేశారని గుర్తు చేశారు. పీపుల్స్ మార్ ్చ పాదయాత్ర కొండమల్లేపల్లి మండలంలో 1000 కిలో మీటర్లు పూర్తి అయిన సందర్భంగా వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు వ్యవసాయ క్షేత్రంలో పైలాన్ ఆవిష్కరణ విషయాన్ని కూడా గుర్తు చేశ్రారు. వెంటనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నవ్వుతూ స ్పందిస్తూ అన్ని విషయాలు



గుర్తు ఉన్నాయని పీపుల్ మార్ ్చ పాదయాత్రలో వీరు అందించిన సహకారం చాల గొప ్పదని అన్నారని తెలిపారు. పార్టీ శ్రేణులు, అభిమానుల రాకతో ప్రజాభవన్ పరిసర ప్రాంతాలు కిక్కిరిసి పోయాయని తెలిపారు. వారితో పాటు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షులు ముడావత్ మంగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీని కలిసిన కాంగ్రెస్ మండల నాయకులు

*మద్దిరాల, జూన్ 15 ప్రభాతవార్త:*



భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన ్న యాదవ్‌లను నూతనకల్ ప్రొపేసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో వస్తున్న క్రమంలో మద్దిరాల మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఎంపీని, జిల్లా అధ్యక్షులను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం పచ్చిపాల సుమతివెంకన్న, కాంగ్రెస్ మండలాధ్యక్షులు ముక్కల అవిలమల్లు, వాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కొమ్ము అంజయ్య, వల్లపు రమేష్, వేలేటి శ్యామ్‌రెడ్డి, కొమ్ము జోహార్, పాల్వాయి సురేష్, పాలభిందల శ్రీను, కుమార్, పులిగిల్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గడ్డంపల్లి వినయ్‌రెడ్డి జన్మదిన వేడుకలు

*పెద్దవూర, జూన్ 15 ప్రభాతవార్త:*



కాంగ్రెస్ నాయకులు గడ్డంపల్లి వినయ్‌రెడ్డి జన్మదిన వేడుకలు పెద్దవూర మండల కేంద్రంలో శనివారం కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. మాజీ జడ్పీవైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి కేక్‌కట్ చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, పెద్దవూర మండల పార్టీ అధ్యక్షులు పబ్బు గిరి, గుర్రం పృథ్వీధర్‌రెడ్డి, గాలి సైదిరెడ్డి, కూన్‌రెడ్డి రాజశేఖర్ రెడ్డి, తన్నీరు సతీష్, రామాంజిరెడ్డి, బిచ్చునాయక్, లక్ష్మయ్య, రవీందర్‌రెడ్డి, ముత్యంరెడ్డి, వాసుదేవుల రవీందర్‌రెడ్డి, చీనా నాయక్, లాలు, మాడుగుల శ్రీను, అంజి తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ గీత కార్మికుడు మృతి

*నూతనకల్,15జూన్,ప్రభాతవార్త:*



చికిత్స పొందుతూ గీత కార్మికుడు మృతి చెందిన సంఘ టన మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో శనివారం జ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బింగి లి ంగయ్య(45) గత కొద్ది రోజుల క్రితం తాడిచెట్టు ఎక్కుతూ ప్రవ ాదవశాత్తు మోకు జారి కిందపడటంతో తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు వారు తెలిపారు. మృతునికి భార్య ,కుమారుడు ఉన్నారు. కుమారుడు బింగి మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జూకూరు సైదులు తెలిపారు.

## చదువే జీవితానికి వెలుగు,చదువుతోనే గ్రామాల అభివృద్ధి

### పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్

*మునుగోడు,15జూన్,ప్రభాతవార్త:*



చదువే జీవితానికి వెలుగు,చదువుతోనే గ్రామాల అభివృద్ధి అని నమ్మిన వేదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ మేఘరెడ్డి ,వారి సోదరులు శ్రీనివాస్‌రెడ్డి,విజేందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో మునుగోడు మండలం కొంపెల్లి గ్రామంలో పేదింటి పిల్లల చదువుకోసం ఎంతో కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా కొంపల్లి గ్రామానికి చెందిన చదువుల సరస్వతి జీడిమెట్ల భవ్యశ్రీ చౌటుప్పల్ గురుకులంలో సీటు సంపాదించగా,ఆ అమ్మాయి చదువుకు అవసరమ్యే వస్తువులను అందజేశారు. పేదింటి పిల్లలకు సహాయ సహకారాలు అందిస్తున్న వేదిరే బ్రదర్స్ గొప్పదనం ఎనలేనిదని, భవిష్యత్తులో మరెన్నో కార్యక్రమాలు చేపట్టి విజయాలు సాధించి కొంపల్లిని అభివృద్ధి పథంలో నడపాలని గ్రామ ప్రజలు కోరారు.




తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

## ట్రాక్టర్ బైక్ ఢీ ముగ్గురికి గాయాలు

*మద్దిరాల,జూన్ 15 ప్రభాతవార్త:*



ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బైక్ ఢీకొని ముగ్గురికి గాయాలు అయిన సంఘటన మండల పరిధిలోని పోలుమాళ్ల గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పోలుమాళ్ల గ్రామానికి చెందిన బెజ్జంఇ రాజు, కొడుకులు సాయితేజ, శివతేజ గ్రామం నుండి బైక్‌పై స్టేజీ వద్దకు వస్తున్న క్రమంలో అదే గ్రామానికి చెందిన కొంసాని శ్రీనివాస్‌రెడ్డి స్టేజీ నుండి గ్రామాలోకి వెళ్లే క్రమంలో మూలమలుపు వద్ద బైక్‌ను ఢీకొట్టడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న ముగ్గురు క్రింద పడడంతో తీవ్ర గాయలైనవని స్థానికులు తెలిపారు. గాయాలు అయిన వ్యక్తులను 108అందుబాటులో లేకపోవడంతో ప్రైవేట్ వాహనంలో సూర్యాపేటకు తరలించారు. ముగ్గురికి పరిస్థితి విషమించడంతో అక్కడి నుండి హైదరాబాద్‌కు తరలించారని స్థానికులు తెలిపారు. పోలీసులను వివరణ అడగగా ఏలాంటి పిటిషన్ రాలేదు అని తెలిపారు.

## పేదలకు సేవ చేయడమే తన లక్ష్యం

### కంకణాల నివేదిత రెడ్డి

*పెద్దవూర, జూన్ 15 ప్రభాతవార్త:*



పేదలకు సేవ చేయడమే తన లక్ష్యమని బీజేపీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇంచార్జి కంకణాల నివేదిత రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పులిచర్ల గ్రామానికి చెందిన కామిశెట్టి సాయమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఆమె ఎస్ఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియల అనంతరం వచ్చిన బంధువులకు, గ్రామస్తులకు భోజనాలు పంపించడం జరిగింది.

# ములుగులో ప్రతి సోమవారం విద్యుత్ శాఖ ప్రజావాణి

**వినియోగదారుల సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్**

**కన్జ్యూమర్స్ విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించాలి**

**కరంటు శౌర్యానికి పాల్పడితే చట్టపరంగా చర్యలు తప్పవు**

**ములుగు డివిజనల్ ఇంజీనీర్ పి. నాగేశ్వర్ రావు**

*ములుగు, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులకు చేరువయ్యే కార్యక్రమంలో భాగంగా వారి ఫిర్యాదులు తీసుకొని సకాలంలో పరిష్కరించేందుకు ఎన్పీడీసీఎల్ పరిధిలోని 16 సర్కిళ్ల లో ప్రతి సోమవారం విద్యుత్ శాఖ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు ములుగు డివిజనల్ ఇంజీనీర్ పి. నాగేశ్వర్ రావు శనివారం ప్రకటన విడుదల చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో ప్రతీ సోమవారం ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు డివిజనల్ ఆఫీస్, సబ్ డివిజనల్ ఆఫీస్, ఈఆర్వో, సెక్షన్ ఆఫీస్‌లలో, అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సర్కిల్ ఆఫీస్‌లో విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. వినియోగదారులు చేసే ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించేలా చూస్తామన్నారు. టీజీ ఎన్పీడీసీఎల్ లోని పోర్టల్‌ను కన్స్యూమర్ రిసెప్షన్ డెస్క్‌ల కు అనుసంధానం చేసి విద్యుత్ ప్రజావాణి అనే మరొక పోర్టల్‌ను ఏర్పాటు చేసి వినియోగదారులకు మరింత చేరువ చేస్తున్నామని డీఈ పేర్కొన్నారు. అలాగే విద్యుత్ వినియోగదారులకు తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ శాఖ ఆధ్వ ర్యంలో మెరుగైన విద్యుత్‌ను అంది స్తున్నామని తెలిపారు.



అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి జీరో బిల్లు ఇస్తు న్నామని ఆయన పేర్కొన్నారు. అయితే విద్యుత్ వినియోగ దారులు ఎప్పటికప్పుడు ప్రతి నెల బిల్లులు చెల్లించాలని డీఈ పి. నాగేశ్వర్ రావు తెలిపారు. బిల్లుల చెల్లింపులో నిర్లక్ష్యం చేస్తే అపరాద రుసుముతో చెల్లించాల్సి వస్తుందని, అలా కూడా విద్యుత్ బిల్లులు చెల్లించకుంటే విద్యుత్ సరఫరా నిలిపి వేస్తామని ఆయన వివరించారు. అలాగే విద్యు శౌర్యానికి పాల్పడటం చట్టరీత్య నేరమని, విద్యుత్ శౌర్యానికి పాల్పడకుండా ప్రతి ఒక్కరు ఇంటికి మీటరు తీసుకొని దర్జాగా కరంటును వినియోగించుకోవచ్చునని డీఈ నాగేశ్వర్ రావు తెలిపారు.

# పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి ఓ వరం

**-ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి**

*పరకాల, జూన్ 15, ప్రభాతవార్త*

పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి పథకం వరంలాంటిదని పరకాల శాసన సభ్యుడు రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణి చేశారు. పరకాల నియోజకవర్గం పరిధిలోని 33మంది లబ్ధిదారులకు చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి కార్యక్రమాలను ఎలక్షన్ ముందు ఇచ్చిన హామీలో భాగంగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమల్లో భాగంగా ఇప్పటికే అమలు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు పేదల పక్షాన పనిచేస్తుందని, గత ప్రభుత్వంలో ఉన్న పథకాలను కూడా కొనసాగిస్తూ లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పాలన కొనసాగిస్తామని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను సీఎం



ఏదో ఒక రూపంలో ఆదుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. బడుగు బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తక్కలపల్లి స్వర్ణలత, పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, అధికారులు, ప్రజాప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పత్తి విత్తనాల బ్లాక్ దందా

*పరకాల, జూన్ 15, ప్రభాతవార్త*

అధిక ధరలు విక్రయాలపై దృష్టి సారించడం లేదు. దీంతో పరకాల డివిజన్ పరిధిలో కొందరు దళారులు మార్కెట్‌లో పత్తి విత్తనాలు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. పెరిగిన విత్తన ధరలతోనే ఇబ్బందులు పడుతున్న రైతులు బ్లాక్ దందాతో మరింత నష్టపోతున్నారు. పరకాల డివిజన్ పరిధిలో ఈ వానాకాలం సీజన్ గత సీజన్ కంటే ఎక్కువ ఎకరాల్లో సాగు అంచనాలు ఉండగా వీటిలో ఎక్కువ శాతం పత్తిని సాగు చేయనున్నారని అధికారులు అంచనా వేస్తున్నారు. డివిజన్ పరిధిలోని మండలాల్లో పత్తి అధికంగా సాగు చేస్తారు.అయితే కొన్ని బ్రాండెడ్ కంపెనీల పత్తి విత్తనాల స్టాకు తక్కువగా ఉందని ఆశించిన రీతిలో సరఫరా చేయలేక పోతున్నామని పత్తి విత్తనాల కంపెనీలు డీలర్లు చెప్తున్నారు. గత ఏడాది దిగుబడి ఎక్కువ వచ్చిన రకాలను రైతులకు ఇవ్వకుండా కృత్రిమ కొరత చూపుతూ అధిక ధరలకు విక్రయిస్తున్నారు. కొన్ని బ్రాండెడ్ కంపెనీల విత్తనాలకు మార్కెట్‌లో డిమాండ్ పెరిగింది. ఇదే అదునుగా డీలర్లు మార్కెట్‌లో ఆ విత్తనాలు అందుబాటులో ఉంచకుండా వ్యాపారులు చూస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇంకా గతేడాది ఈ కంపెనీ విత్తనాలు సాగు చేయగా ఎకరాకు 10 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చిందని రైతులు పేర్కొంటున్నారు. ఆ విత్తనాలు కావాలని దుకాణాల వద్దకు వెళ్ళితే లేవని చెబుతున్నారని ధర ఎక్కువ ఇస్తామంటే సుమారు 450 గ్రాముల విత్తన ప్యాకెట్ ధర ఉదాహరణకు రూ.868 ఉండగా రూ.2వేల నుండి 2500 వరకు విక్రయిస్తున్నారు. బిల్లు మాత్రం ఎమ్మార్పి ధరకే రాసి ఇస్తున్నారని రైతులు పేర్కొంటున్నారు. అన్ని రకాల విత్తనాలు అందుబాటులో ఉన్న మార్కెట్‌లో డిమాండ్ ఉన్న విత్తనాలు మాత్రం కనిపించడం లేదని రైతులు వాపోతున్నారు. వర్షాలు ప్రారంభం అయిన వ్యాపారులు సహకరించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.






కొందరు వ్యాపారులు పత్తి విత్తనాలు గోదాంలలో, ఇతర చోట్ల నిల్వ ఉంచి అధిక ధర చెల్లించిన వారికి తెచ్చి ఇస్తున్నారని రైతులు పేర్కొంటున్నారు. నకిలీ కాలం చెల్లిన విత్తనాలు మందులు సైతం గోదాముల్లో ఉన్నప్పటికి అధికారులు మాత్రం నామమాత్రంగా దుకాణాల్లో తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ఇదంతా వ్యవసాయాధికారులకు తెలిసే జరుగుతుందని రైతు సంఘాల నాయకులు ఆరో పిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతా ధికారులు గాని జిల్లా కలెక్టర్‌గాని స్పందించి విత్తనాల కృత్రిమ కొరత సృష్టిస్తున్న వ్యాపారులు, డీలర్లు వారికి సహకరిస్తున్న స్థానిక అధికారులపై చర్యలు తీసుకోవాలని పత్తి విత్తనాల ధరలను నియంత్రించి అన్ని రకాల కంపెనీల విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచాలని రైతులు రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు. రైతులు అడిగిన విత్తన ప్యాకెట్లు ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# టిజిఆర్‌టిసి వరంగల్ రీజినల్ మేనేజర్ జాస్తి శ్రీలత బదిలీ

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

గత రెండు సంవత్సరాల నుండి ఆర్టీసి వరంగల్ రీజినల్ మేనేజర్‌గా పనిచేసిన జాస్తి శ్రీలత హైదరాబాద్ జోన్ రంగారెడ్డి జిల్లా రీజినల్ మేనేజర్‌గా బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో హైదరాబాద్ చార్మినార్ డివిజన్ డిప్యూటి రీజినల్ మేనేజర్(ఓ)గా పనిచేసిన డి.విజబాను ప్రమోషన్‌పై వరంగల్ రీజినల్ మేనేజర్‌గా వరంగల్ రీజియన్‌కి వస్తున్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందిస్తున్నాం

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

*మహబూబాబాద్, ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య చికిత్స అందిస్తున్నామని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. శనివారం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి వైద్యులు సమయపాలన పటించి రోగులకు అందుబాటులో ఉండాలన్నారు. వైద్యకళాశాలలో ఎమైన అవసరాలుంటే తన దృష్టికి తీసుకరావాలని వాటి పరిష్కారం దిశగా కృషిచేస్తానన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్యులు, సిబ్బంది దురుసుగా ప్రవర్తించకుండా వారికి సరైన వైద్యచికిత్స అందించే విధంగా కృషిచేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువతో సత్క రించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్, వైద్యులు వెంకన్న, వెంకట్రాములు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలి

*నర్సంపేట, ప్రభాతవార్త*



నర్సంపేట నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సదుపాయాలు కల్పించాలని,పాఠ్య పుస్తకాలను, యూనిఫామ్‌లను వెంటనే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను పరిష్కారించాలని ఏఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు దిడ్డి పార్థసారధి మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో గత సంవత్సరం సబ్జెక్టులు బోధించే ఉపాధ్యాయులు లేక విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని,ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని ప్రతి పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని విద్యాశాఖ కార్యాలయంలో అధికారి భరత్‌కు వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు స్టాలిన్, సిద్దు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# నిరుపయోగంగా ఉన్న వాహన విడి పరికరాలకు వేలం

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే**

*ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి*

ఈ నెల 19 బుధవారం జిల్లా పోలీస్ శాఖకు సంబంధించి నిరుప యోగంగా ఉన్న వాహన విడి పరిక రాలకు ప్రభుత్వం మార్గ దర్శ కాలను అనుసరించి జిల్లా ఆర్మడ్ రిజర్వు ప్రధాన కార్యాలయంలో వేలం నిర్వహించనున్నట్లు ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. ఈ వేలంలో ప్రజలు ఎవరైనా పాల్గొనవచ్చన, ఈ వేలం ప్రక్రియ తేది 19.06.2024 బుధవారం రోజున ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుందని, వేలంలో పాల్గనేవారు, తమ ఆధార్ కార్డు లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డుతో పాటు, రూ. 3000 రుసుము తిరిగి చెల్లించడం జరుగుతుందని, వేలం గురించి మరిన్ని వివరాలకు అర్మడ్ రిజర్వు ప్రధాన కార్యాలయంలో ఎంటీఓ కిరణ్ ను 8712658170 ఫోన్ నంబర్ ద్వారా సంప్రదించవచ్చునని ఎస్పి తెలిపారు.



# తూ..తూ.. మంత్రంగా జన ఆరోగ్య సమితి సమావేశం

హాజరుకాని అధికారులు ,ప్రజా ప్రతినిధులు

గతంలో చేసిన తీర్మానాలకు మరో రెండు తీర్మాణాలు జోడించి మమ అనిపించిన వైనం


గత రెండు సమావేశాలలో కూడా ఇవే తీర్మాణాలు

ఎక్కడ వేసిన గొంగళి అక్కడే..

పట్టింపులేని ఆరోగ్యశాఖ అధికారులు ,పేరుకే జన ఆరోగ్య సమితి సమావేశం

**పెన్‌పహాడ్,15జూన్,ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించవలసిన జన ఆరోగ్య సమితి సమావేశం శనివారం మరోసారి తూ..తూ.. మంత్రంగా నిర్వహించారు. ఈ సమావేశానికి మండల అధ్యక్షులు, ఎంపిడివో, తహసీల్దార్, విద్యాశాఖ, ఐసిడిఎస్ అధికారులు,ప్రజా ప్రతినిధులు హాజరు కావాల్సి నప్పటికీ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ స్రవంతి,ఎంపిడివో కార్యాలయ సూపరిండెంట్ బాణాల శ్రీనివాస్ తప్ప మరెవరూ హాజరుకాకపోవడంతో గతంలో చేసిన తీర్మానాలను ప్రాథమిక ఆరోగ్యకేంద్రం హెచ్ ఈవో చంద్రశేఖర్‌రాజు చదివి వినిపించి వాటికి మరో రెండు తీర్మాణాలను కలిపి మమ అనిపించారు.

గతంలో చేసిన తీర్మానాలు అమలు చేయకపోవడంతో నిధులు వెనక్కిమళ్లిన సంగతి విదితమే. ఈ తీర్మాణాలు కూడా పేపర్లకే పరిమితమయ్యేలా కనిపిస్తున్నాయి,గత మూడు నెలల క్రితం చేసిన తీర్మాణాలు సమావేశ మందిరానికి అనుసంధానంగా రెండు బాత్‌రూంలు ఏర్పాటు చేయాలని,రోగులకు సంబందించిన త్రాగునీటి వ్యవస్థ ఆర్‌వో మిషన్ ఏర్పాటు, ఆసుపత్రిలో రోగులకు టాయిలెట్స్, వైరింగ్ మార్చుట, నీటి సరఫరాకు కొత్త పైప్‌లైన్ నిర్మాణం, గతంలో చనిపోయిన స్వీపర్ స్థానంలో నూతన స్వీపర్ పోస్టు ఆమోదించడం,సమావేశ మందిరంలో ఫర్నిచర్ అమర్చుట, ఆసుపత్రికి సంబందించి ఇంటర్నెట్,వాటర్‌బిల్ చెల్లింపులు, గ్రామాల్లో విజిట్‌కు వాహనం ఏర్పాటు వంటి తీర్మాణాలు గతంలో చేయగా,వాటికి మరో రెండు తీర్మానాలు గాజుల మల్కాపురం,చీదెళ్ల గ్రామాల్లో పల్లెదవఖానాల్లో వాటర్ సప్లై ఏర్పాటు,చెట్ల ముకుందాపురం గ్రామంలో ఉప కేంద్రానికి విద్యుత్ ,వాటర్ సప్లై ఏర్పాటు కోసం తీర్మాణాలు చేసి సమావేశాన్ని మ..మ అనిపించారు. ఇంత జరుగుతున్నా ఆరోగ్య శాఖ అధికారులు పట్టించుకోకపోవడం విశేషం, అంతేకాకుండా ఈ తీర్మాణాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా మారాయి. ఈ సమావేశంలో హెచ్‌ఈవో శ్రీనివాస్,సూపర్వైజర్ సైదులు, ఎఎన్‌ఎం ఈరమ్మ,స్లీపర్,తదితరులు పాల్గొన్నారు.





# స్థానిక సమరం మరింత ఆలస్యమేనా ..?

రిజర్వేషన్‌ల రొటేషన్‌పై మొగ్గు చూపుతున్న ప్రభుత్వం

మండల పరిషత్‌లో సైతం ప్రత్యేకాధికారులే

ఆశావాహుల్లో నిరాశలు




**గుండాల, ప్రభాతవార్త :**
స్థానిక సంస్థల్లో పోటీ చేయాల్సిన ఆశా వాహుల్లో నిరాశలు వెంటాడుతున్నాయి. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు సకాలంలో పచ్చజెండా ఊపితే తమకు అదృష్టం కలిసి వస్తుందని, పోటీ చేయాలనే ఆలోచనలో ఉన్న నేతలు తీవ్ర అయోమయానికి గురవుతున్నారు. ఇదిలా ఉండగా 2011 జనాభా లెక్కల ప్రకారమే రొటేషన్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తుంది. దీంతో పోటీ చేయాలనుకున్న నేతలు తమ రాజకీయ భవిష్యత్తు రొటేషన్ విధానంలో రిజర్వేషన్లను అమలు చేస్తే ఎక్కడ గండి పడుతుందో అని తీవ్ర అయో మయానికి గురవుతున్నారు. ఇదిలా ఉండగా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ముందు బీసీ కులగణన చేసి బీసీ రిజర్వేషన్ సంఖ్య పెంచిన తరువాతనే స్థానిక సంస్థలకు వెళ్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి స్వాక్షాత్తు హామిని ఇవ్వడంతో బడుగు, బలహీన వర్గాల నుంచి పోటీ చేసే అభ్యర్థుల్లో నూతన ఉత్సాహం కలిగించింది. ఇదిలా ఉండగా జూలై 4న ఎంపీపీ, జడ్పీటీసీ పదవి కాలం ముగుస్తుండడంతో మండల పరిషత్‌లో సైతం ప్రత్యేక అధికారులను నియమించేందుకే ప్రభుత్వం మొగ్గు చూపుతున్నట్లు కనిపిస్తుంది. ఫలితంగా ఇప్పట్లో మండల పరిషత్ ఎన్నికలకు నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా లేనట్లు కనిపిస్తుంది. కాగా .. ఫిబ్రవరి 1 నుంచి గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పరిపాలన కొనసాగుతున్నప్పటికి జూలై 04న ఎంపీపీ, జడ్పీటీసీల పదవి కాలం ముగుస్తుండడంతో స్థానిక సంస్థల ఎన్నికల సమరం వైపు ప్రభుత్వం కసరత్తు చేస్తున్న ఆలోచనలు దరిదాపున కనిపించడం లేదు. మరో 19 రోజుల్లో పదవి కాలం ముగుస్తున్నప్పటికి ఎంపీపీ, జడ్పీటీసీ ఎన్నికల వైపు అధికార యంత్రాంగం సైతం అటు వైపు దృష్టి సారించినట్లు కనిపించడం లేదు. ఎన్నికల నోటిఫికేషన్ నెల రోజుల ముందే అధికారులు అందుకు అవసరం అయిన ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇవ్వడంతో పాటు అందుకు అవసరమైన పోలింగ్ బాక్స్‌లను ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇటువంటి కసరత్తు ప్రస్తుతం కనిపించకపోతుండడంతో అక్టోబర్ లేదా నవంబర్ నెలలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తారన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో 1740 గ్రామపంచాయతీలు ఉండగా 71 మండలాలకు ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. ఇటీవల నూతన మండలాలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఈ సంఖ్య బలం మరింత పెరిగింది. రొటేషన్ పద్ధతిలో 2011 జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్‌లను అమలు చేస్తే నేతల అంచనాలు మరింత తారుమారు అయ్యే అవకాశాలు లేకపోలేదు. గత పదేండ్లుగా అధికారం లేని కాంగ్రెస్ పార్టీ నుంచి స్థానిక సంస్థలపై ఆశలు పెంచుకున్న నేతల ఆశలు రిజర్వేషన్‌లు ఎక్కడ తారుమారు చేస్తాయో అన్న గందరగోళం మధ్య కొట్టుమిట్లాడుతున్నారు. ఏది ఏమైనా ఇప్పటికే గ్రామాల్లో ప్రజాప్రతినిధులు లేకపోవడంతో ప్రత్యేకాధికారుల పరిపాలనతో ప్రజలకు మెరుగైన సేవలు అందలేకపోతున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాలు ఉండగా 421 గ్రామపంచాయతీలకు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. కాగా .. అక్టోబర్ నెలలో ఎన్నికలు నిర్వహిస్తారని ఊహా గానాలు వెలువడుతున్నప్పటికి ఎక్కడ రిజర్వేషన్‌లు గండికొడతాయోనని ఆశావాహుల్లో ఆందోళనలకు గురి చేస్తున్నాయి. రొటేషన్ పద్ధతిలో ఎన్నికలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇస్తే గుండాల మండలంలో తుర్కలాషాపురం, మరిపడిగ, అనంతారం, కొమ్మాయిపల్లి గ్రామపంచాయతీలు ఎస్సీ కేటగిరికి రిజర్వ్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# అతి త్వరలో బీఆర్‌ఎస్ పార్టీ విలీనం కాబోతోంది

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**నల్గొండ ప్రతినిధి:**
శనివారం మంత్రి నల్గొండలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఇక బీఆర్‌ఎస్ పని అయిపోయిందని విమర్శించారు.

కాంగ్రెస్‌ను విమర్శించే అర్హత హరీష్‌రావు ఏమాత్రం లేదని మండి పడ్డారు. ఆగస్టు 15వ తేదిలోపు రూ.2లక్షల రుణమాఫీ చేసి తీరుతామన్నారు. బీఆర్‌ఎస్ హాయంలో చేసిన అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలు కడుతోందని చెప్పారు. కాళేశ్వరం మిషన్ భగీరథలో కోట్లలో అవినీతి జరిగిందని ఆరోపించారు. కేసీఆర్ అప్పుడు ప్రగతిభవన్‌కు, ఇప్పుడు ఫామ్ హౌస్‌కు పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు.కూలిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టు, విద్య గురించి కేసీఆర్ తన పాలనలో ఏరోజు పట్టించుకోలేదన్నారు. కేసీఆర్ దక్షిణ తెలంగాణను చిన్నచూపు చూశారన్నారు. ఇటీవలి సార్వత్రిక ఎన్నికల ఫలితాలు అందుకు నిదర్శనమన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం



**మఠంపల్లి జూన్ 15 ప్రభాతవార్త**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్య లు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సి ంహామూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యావ్యవస్థలో గుణాత్మకమైన మార్పులు

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి




**శాలిగౌరారం ప్రభాతవార్త:**
ప్రభుత్వ పాఠశాలలో గుణాత్మక విద్యానందించాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డిన్డ వెంకట రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వల్లాల మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఆచార్య జయ శంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చిందని, ప్రతి పాఠశాలలో విద్యార్థులకు గుణాత్మక విద్యానందించనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యా వ్యవస్థ బలోపేతానికి రూ.25వేల కోట్లు కేటాయించిందని స్పష్టం చేశారు. పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 6వేల పాఠశాలలు మూసివేయడం జరిగిందని అన్నారు. దశల వారిగా రూ.600 కోట్లతో అన్ని పాఠశాలలను మోడల్ స్కూల్స్‌గా తీర్చిదిద్దుతామని అన్నారు. రాష్ట్రంలో అభయ హస్తంలో ఉన్న అన్ని పథకాలు అర్హులందరికీ అందిస్తామని, అలాగే రూ.2లక్షల రైతు రుణమాఫీ ఆగస్టు 15 నాటికి చేస్తామని స్పష్టం చేశారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని కార్పొరేట్ స్థాయిలో విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించి పిల్లలకు బంగారు భవిష్యత్ కల్పించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లను నియోజకవర్గాల వారిగా పేదలైన అర్హులకు నిర్మించి ఇస్తామని, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు రూ.2,10,000 ఆర్థిక సాయం అందజేశారు. ఎన్సిసి స్పోర్ట్స్ గాను రూ.50వేలు అందజేశారు. వంట చేసే వంట పరికరాల కొనుగోలు గాను వంట రూ.2,50,000 అందజేశారు. ఆసిఫ్ నగర్ కాలువను త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా పిల్లలకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు ఈ సందర్భంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఎర్ర రణిలా, వల్లాల ఎంపీటీసీ మాధగోని కవిత రామలింగయ్య, వల్లల మాజీ సర్పంచ్ ఇంతియాజ్, తహసిల్దార్ అన్వర్ హుస్సేన్, ఎంపీడీవో రేకల లక్ష్మయ్య, మండల విద్యాధికారి ఎం.నాగయ్య, వల్లాల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాగిణి, ఏపీఎం జానకి తదితరులు పాల్గొన్నారు.